జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | సోమవారం 14 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 228 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



# రహదారులపై రక్తపాతం



## ప్రమాదాల నిలయంగా జాతీయ రహదారి!

### వరుసగా రెండు లారీలు బోల్తా: ప్రాణాపాయం తప్పడంతో ఊపిరి పీల్చుకున్న స్థానికులు

### ఓవర్‌టేకింగ్‌లు, పరిమితికి మించిన వేగమే ప్రధాన కారణం

**ఇందల్వాయి, సెప్టెంబర్ 13,(ప్రజా జ్యోతి):**

ఇందల్వాయి మండల పరిధిలోని ప్రధాన రహదారులపై వాహన చోదకులు కాల యముడితో చెలగాటమాడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై వరుస ప్రమాదాలు జరుగుతుండటంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇందల్వాయి ఫారెస్ట్ ఏరియా మరియు చంద్రయన్‌పల్లి శివారుల్లో తాజాగా చోటు చేసుకున్న రెండు వేర్వేరు ప్రమాదాలు స్థానికంగా కలకలం సృష్టించాయి. అదృష్టవశాత్తు రెండింట్లోనూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**ఓవర్‌టేకింగ్ యత్నం.. బోల్తా పడ్డ పత్తి విత్తనాల లారీ**

పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా నుంచి భారీగా పత్తి విత్తనాల లోడుతో రాజస్థాన్, హర్యానా రాష్ట్రాలకు వెళ్తున్న లారీ ఇందల్వాయి రేంజ్ ఫారెస్ట్ శివారుకు చేరుకోగానే ప్రమాదానికి గురైంది. రహదారిపై వెళ్తున్న మరొక వాహనాన్ని అధిగమించేందుకు (ఓవర్‌టేక్) లారీ డ్రైవర్ మునీష్ ప్రయత్నించాడు. అదే సమయంలో అకస్మాత్తుగా ఎదురుగా మరొక వాహనం రావడంతో, ప్రమాదాన్ని తప్పించే క్రమంలో డ్రైవర్ వాహనాన్ని అదుపు చేయలేకపోయాడు. దీంతో లారీ రహదారి పక్కనే బోల్తా పడింది. ప్రమాద సమయంలో లారీలో ఇద్దరు డ్రైవర్లు, ఇద్దరు క్లీనర్లు ఉన్నప్పటికీ, అందరూ క్షేమంగా బయటపడటంతో అధికారులు రిలీఫ్ అయ్యారు.

**?చంద్రయన్‌పల్లి వద్ద ఫారెస్ట్‌లోకి దూసుకెళ్లిన మరో భారీ వాహనం**

ఈ ప్రమాదం జరిగిన కొద్ది గంటల్లోనే, చంద్రయన్‌పల్లి శివారులో మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో మరొక ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వస్తున్న ఒక భారీ లారీ అకస్మాత్తుగా అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న ఫారెస్ట్ ఏరియాలోకి దూసుకెళ్లి చెట్లను ఢీకొట్టి ఆగిపోయింది. ఒకే రోజు, అతి సమీప ప్రాంతాల్లో రెండు భారీ వాహనాలు అదుపుతప్పడం ఇక్కడ రోడ్డు భద్రతా లోపాలను ఎత్తిచూపుతోంది. - మిగతా 2లో

## నేడు వినాయక చతుర్థి... మండపాలకు తరులుతున్న గణనాథులు..!



## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ తప్పుడు వాదనలను తిప్పికొట్టాలి

### కమ్యూనిస్టు పోరాట యోధుల ఆశయాలను యువతకు తెలియజేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** దేశ్‌ముఖ్‌లు, దొరలు, నిజాం పాలకులు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం జిల్లా - మిగతా 2లో



## ఇస్రోజీవాడిలో 80 ఏళ్ల వినాయక ఉత్సవాల వైభవం



నాలుగు తరాల సంప్రదాయానికి సజీవ సాక్ష్యం చైతన్య యువజన సంఘం

తాతల నాటి సంప్రదాయానికి 80 ఏళ్ల చరిత్ర..!

నాలుగు తరాలుగా చెక్కుచెదరని వినాయక ఉత్సవాలు..!

ఇస్రోజీవాడిలో అంగరంగ వైభవంగా వినాయక చవితి వేడుకలు

80వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక సంబరాలు

పూర్వీకుల వారసత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న నేటి యువతరం



## సీఎం మా ఊసే ఎత్తడం లేదు

# హామీకి మూడేళ్లు

-- హామీ ఇచ్చి ఆగం చేశారు

-- సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

-- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణ డిమాండ్

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 13 న ప్రామిస్ డే సందర్భంగా విద్యా శాఖ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త ఉద్యోగులు సీఎం ప్రామిస్ డే నిర్వహించారు. అని జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ తెలిపారు. అధికారంలోకి రాగానే నెల రోజుల లోపు సమగ్ర శిక్షా ఉద్యోగులను సగర్వంగా సచివాలయానికి పిలిచి పే స్కేలు ను అమలు చేసి ఉద్యోగ భద్రత - మిగతా 2లో

## ఘనంగా మట్టి వినాయకుల పంపిణీ

గ్రామంలో గత పది సంవత్సరాలుగా ఆనవాయితీగ వస్తున్న మట్టి వినాయకుల ప్రతిష్టాపన

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే ప్రతిష్టించాలి

డీజేలకు దూరంగా ఉండి శాంతియుతంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి

కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, దేవునిపల్లి ఎస్సై రంజిత్

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, దేవునిపల్లి ఎస్సై రంజిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కామారెడ్డిలోని శ్రీ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ డెంటల్ అండ్ కాస్మొటిక్ క్లినిక్ డాక్టర్ శ్రీనివాస్ గర్గుల్ గ్రామానికి 108 మట్టి వినాయకులను అందజేశారు. అనంతరం సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని వినాయక మండపాలు, యువకులు మరియు వినాయక సంఘాలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. - మిగతా 2లో



# 37వ డివిజన్‌లో మట్టిగణపతులు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** నగరంలోని 37వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి టెంట్ హౌస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డితో పాటు నగర మేయర్ ఉమారాణి,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతూ పర్యావర ణాన్ని కాపాడేందుకు మనవంతుగా కృషి చేయాలని, ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఎర్రం గంగాధర్, ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యులు బొబ్బిలి మురళి, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందల్వాయి రహదారులపై రక్తపాతం..

-మొదటిపేజీ తరువాయి

యుద్ధ ప్రాతిపదికన భద్రతా చర్యలు చేపట్టాలి: స్థానికుల డిమాండ్

మండల పరిధిలోని ప్రమాదకర మలుపులు, ఫారెస్ట్ పరిసర ప్రాంతాల్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కింది భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు:

**బ్లాక్ స్పాట్ల గుర్తింపు:**

మండలంలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను వెంటనే 'బ్లాక్ స్పాట్లు'గా గుర్తించి, హెచ్చరిక బోర్డులు పెట్టాలి .

**రిఫ్లెక్టివ్ సిగ్నల్స్ ఒ బారికేడ్లు:**

రాత్రివేళల్లో ప్రయాణించే వాహనదారులకు రోడ్డు మలుపులు, అంచులు స్పష్టంగా కనిపించేలా రేడియం సూచికలు, ఇండికేటర్లు, డివైడర్లు మరియు బారికేడ్లను ఏర్పాటు చేయాలి. అతివేగం మరియు బాధ్యతారాహిత్యమైన ఓవర్‌టేకింగ్‌లను నిరోధించేందుకు స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ గన్స్ ద్వారా నిఘా ఏర్పాటు చేయాలి. అధికారులు తక్షణమే స్పందించి నిరంతరం ప్రమాదాలు జరుగుతున్న ఈ ప్రాంతంలో శాశ్వత రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన బాట పడతామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఐక్య విద్య చిన్నారులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసుల విరాళం



**ఏర్గట్ల, ప్రజాజ్యోతి:** ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఏర్గట్ల గ్రామ సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ పిలుపునిచ్చారు. గ్రామంలోని చిన్నారుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఐక్య విద్య -- ప్రహ్లాద బడి చిన్నారుల కోసం స్టీల్ ప్లేట్లు, స్టీల్ గ్లాసులను ఆయన విరాళంగా అందించారు. చిన్నారులు ప్లాస్టిక్ వస్తువులకు దూరంగా ఉండేలా, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకునేలా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఏర్గట్ల గ్రామాన్ని భవిష్యత్తులో ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఉపేందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐక్య విద్య బృందం సభ్యులు మాట్లాడుతూ.. చిన్నారులకు విద్యతో పాటు సంస్కారం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం తమ లక్ష్యమని తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం సర్పంచ్ ఉపేందర్ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని చిన్నారుల విద్య, సంస్కారాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించి ఐక్య విద్య కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. పిల్లలకు అందించే విద్యా సంస్కారాలే సమాజానికి మనం అందించే ఉత్తమ బహుమతులని పేర్కొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి నిర్వహించాలి

**అల్లర్లకు తావివ్వకుండా లిభక్తిశ్రద్ధలతో పండుగ జరుపుకోవాలి**

**విద్యుత్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి**

**డీజేలకు అనుమతి లేదు : లింగంపల్లి ఎస్ఐ దీపక్ కుమార్**



**లింగంపేట్, సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి )** లింగంపేట్ పరిధిలోని అన్ని గ్రామాలకు వినాయక చవితి పండుగను ప్రశాంత, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, వివాదాలకు తావివ్వకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో పండుగను జరుపుకోవాలని ఎస్ఐ దీపక్ కుమార్ గారు సూచించారు .

ఈ సందర్భంగా ఎస్సై దీపక్ కుమార్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు, గ్రామ ప్రజలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. పండుగ సందర్భంగా గ్రామంలో ఎలాంటి అల్లర్లు, వివాదాలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. గణేష్ మండపాల వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో వర్షాలను దృష్టిలో ఉంచుకుని గణేష్ మండపాల ఏర్పాటు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై తెలిపారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాలు, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని పేర్కొన్నారు. చిన్నపిల్లలు గణేష్ మండపాల వద్దకు వచ్చినప్పుడు నిర్వాహకులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వర్షాలు, విద్యుత్ సౌకర్యాలు, రద్దీ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని పిల్లల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే వినాయక ఉత్సవాల సందర్భంగా డీజేలు ఏర్పాటు చేయవద్దని ఎస్సై దీపక్ కుమార్ స్పష్టం చేశారు. శబ్ద కాలుష్యానికి తావివ్వకుండా పోలీసు శాఖ సూచనలు, ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పండుగను నిర్వహించాలని కోరారు. ఇతరులకు ఇబ్బందులు కలగకుండా, గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. గణేష్ మండపాల నిర్వాహకులు అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలంతా ఐక్యంగా, సోదరభావంతో కలిసి వినాయక చవితి వేడుకలను ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎస్సై దీప కుమార్ పిలుపునిచ్చారు.

# సీఎం మా ఊసే ఎత్తడం లేదు హామీకి మూడేళ్లు



-మొదటిపేజీ తరువాయి

కల్పిస్తామన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోకపోవడం బాధాకరం అన్నారు.13-09-2023 రోజున సమగ్ర శిక్షా ఉద్యోగులకు రెగ్యులర్ చెయ్యాలని ప్రధాన డిమాండ్స్ బి.ఆర్. యస్ ప్రభుత్వం లో రాష్ట్రవ్యాప్త సమ్మెలో చేస్తున్న సమయంలో ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హన్మకొండ జిల్లా లోని ఏకశిలా పార్కు వద్ద సమ్మె చేస్తున్న దగ్గరకు పిసిసి అధ్యక్షుని హోదాలో అక్కడకు వచ్చి తమ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నెల రోజుల లోపు మీ సమస్యలు అన్ని పరిష్కరించి ఆదుకుంటామని భరోసా కల్పించి నేడు మా ఊసే ఎత్తడం లేదని వాపోయారు.జిల్లా శిబిరాలకు వచ్చిన వారిలో నేడు కేబినెట్ మంత్రులుగా ఉన్నారని దాదాపు మూడు సంవత్సరాలు కావొస్తున్న ఏ ఒక్కరు కూడా ప్తస్తుతం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గం ఎమ్మెల్యే. ఎం పి లని కలిసిన లాభం లేకపోవడం తో 2024 డిసెంబర్ లో 29 రోజుల పాటు తిరిగి సమ్మె చేశాము అని అన్నారు. ముఖ్యమంత్రి,ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మరియు బి. సి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నేతృత్వంలో సమ్మె విరమణ జరిగిన

ఇప్పటి వరకు కూడా ఒక్క హామీ అమలు చెయ్యకపోవడం బాధాకరం అన్నారు. ఒప్పంద ప్రకారం హామీ ఇచ్చిన డిమాండ్స్

1) క్యాబ్ నెట్ సబ్ కమిటి సమావేశం ఏర్పాటు చేసి పే స్కెల్ (బేసిక్ పే) అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించడంలో 3 నెలల లోపు పరిష్కారం చేయాలి.

2) ప్రతి సంవత్సరం రీ ఎంగేజ్ అనే పేరుతో 2 రోజులు తొలగించడం ఎత్తి వేయాలి.

3) హెల్త్ కార్డ్స్ ఇవ్వాలి.

4) ఎక్సగ్రేషియా చెల్లిశీచాలి.

5) 29 రోజుల సమ్మె వేతనం చెల్లించి మిగతా ఆర్థికేతర అంశాలు అన్ని వెంటనే పరిష్కరించాలి.

త్వరలో ప్రకటించే పిఆర్సి లో భాగంగా పే స్కేల్(బేసిక్ పే) అమలు చేసి మిగతా ఆర్థికేతర అంశాలు అన్ని వెంటనే పరిష్కారం చేయాలి.

స్వయాన విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్న ముఖ్యమంత్రి సుమారు 19 వేల కుటుంబాలకు న్యాయం చేస్తూ వెంటనే ప్రకటన విడుదల చేయాలని ప్రభుత్వని కోరితున్నాము అన్నారు. లేని పక్షం లో మరో మెరుపు సమ్మె కి వెళ్తామని తెలిపారు.

ప్రధాన కార్యదర్శి సంపత్ మహిళా అధ్యక్షులు వాసంతి,కోశాధికారి మాధవి కార్యవర్గ సభ్యులు శ్రీధర్, రాములు, సంతోష్ రెడ్డి, సాయిలు, శ్రీనివాస్, కళ్యాణ్ లు తమకు న్యాయం చెయ్యాలని ప్రభుత్వని కోరడం జరిగింది.

# శివాజీ మహరాజ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** చత్రపతి శివాజీ మహరాజ్ ఆశయాలను సమాజంలో ముందుకు తీసుకెళ్లి సమాజానికి ఆదర్శంగా నిలువలని శ్రీ శివాజీ మహారాజ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ శివాజీ పాటిల్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గీతా భవన్ కార్యాలయంలో ఆదివారం జిల్లా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల బాధ్యులు అందరూ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ ఆలోచనలను, ఆదర్శాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని, ఎక్కడైతే శివాజీ మహారాజ్ విగ్రహాలను ఏర్పాటు చేశారు ఆ కమిటీ అక్కడ పర్యవేక్షణ చేయాలని, అదేవిధంగా మండల స్థాయిలోని శివాజీ ఆలోచనలను, ప్రతి గ్రామీణ ప్రాంతంలోనూ ప్రతి గ్రామానికి శివాజీ మహరాజ్ ఆదర్శమైన ఆలోచనలను ముందుకు తీసుకువెళ్తూ యువతని చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లేందుకు, వారికి ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసుకొని, ప్రతి కుటుంబాన్ని సాంప్రదా యబద్ధంగా, ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామీణ స్థాయి నుండి ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ రవికుమార్, ఉపాధ్యక్షులు దుర్గ ప్రసాద్ ,రాజేశ్వర్, జాయింట్ సెక్రెటరీ అంబదాసు ,దిగంబర్ పాండ్రి ,కృష్ణ పాటిల్ , పలు మండలల నాయకులు జి.రాజు ,సుభాష్, సిరికొండ వెంకట్ రెడ్డి, రాకేష్, సుధాకర్,ప్రశాంత్ దుబ్బ, కొల్లపాకు రాజు గౌడ్, నవీన్ అరుణ్ కుమార్, ప్రకాష్ , శ్రీనివాస్, రాజయ్య , రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యల పట్ల ప్రభుత్వం విఫలం

**బిజెపి మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్ యాదవ్**



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 13** రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్ యాదవ్ ఆరోపించారు వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఉత్తదేనని తేలిపోయిందని అన్నారు రోజులో కనీసం 10 గంటలు కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావటం లేదని అన్నారు లో వోల్టేజి విద్యుత్ సరఫరా కారణంగా బోరు మోటార్లు కాలిపోయి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలు చేతికి వచ్చే సమయంలో విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు రోజుకు కనీసం18 గంటలు విద్యుత్ సరఫరా చేస్తే తప్ప పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేదని అన్నారు ఒకపక్క యూరియా కష్టాలు మరోపక్క విద్యుత్ సమస్యలు రైతులను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నాయని అన్నారు స్థానిక ఎమ్మెల్యే భూపతిరెడ్డి చొరవ తీసుకొని విద్యుత్ సమస్యను అధిగమించాలని ఆయన కోరారు లేని పక్షంలో రైతులతో కలిసి ప్రభుత్వంపై ఉద్యమిస్తామని హెచ్చరించారు

# ఘనంగా ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** జిల్లా కేంద్రంలోని గీతా భవన్ నందు ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బీసీ నాయకులు అందరూ జై బీసీ అని నినాదాలు చేసి, బీసీల ఐక్యతను ముందుకు తీసుకుపోదామని అన్నారు. అంతే కాకుండా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తో పాటుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కెంపుల నాగరాజు పుట్టినరోజు అయినందున ఇద్దరు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల ఐక్యతను కాపాడుతూ.., మరింత ముందుకు తీసుకువెళ్లే దిశగా కృషి చేస్తామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ...



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :** మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని ధన్ పాల్ లక్ష్మీ బాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు సభ్యులు ప్రణయ్ కుమార్ తెలిపారు. నగరంలోని జవహర్ రోడ్డులో గల కిసాన్ షాపింగ్ మాల్ వద్ద ఉచితంగా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో వినాయకుడికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. విఘ్నాలను తొలగించే భగవంతుడు వినాయకుడు అని తెలిపారు. తమ ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నగరంలోని అన్ని మండపాలకు చెందా రూపంలో సహకారం చేశామని చెప్పారు. పురాణాల ప్రకారం మట్టి వినాయకులను పూజించాలన్నారు. అలాగే స్వాతంత్రోద్యమంలో ఐక్యత కోసం బాలగంగాధర్ తిలక్ వినాయకుల ఉత్సవాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, జ్యోతి మురళి, నాయకులు మరవార్ కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్షకు మద్దతు తెలిపిన ఎల్లారెడ్డి అంబేద్కర్ సంఘం సభ్యులు



**ఎల్లారెడ్డి , సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, అంబేద్కర్ కల్పిత నాయకుడు అంటూ పుస్తకం రాస్తున్న అమర ప్రసాద్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డిలో చేపట్టిన ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకన్న కామారెడ్డిలో నిరాహార దీక్ష చేస్తున్నారు. చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతు పెరుగుతోంది.ఆయన దీక్షకు సంఘీభావంగా ఎల్లారెడ్డి అంబేద్కర్ సంఘం సభ్యులు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అట్కారి బబ్లు మాట్లాడుతూ, మహనీయుడు అంబేద్కర్ ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం, పుస్తకాలు రాయడం సహించరాని నేరమని, అమర ప్రసాద్ పై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సంఘీభావ కార్యక్రమంలో ఎల్లారెడ్డి అంబేద్కర్ సంఘ సభ్యులు నీరుడి నాగరాజు, పెద్దబల్ రాజు, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సభ్యులు మెగావత్ కానిరాం, వెంకటయ్య, ఆంజనేయులు, సాయిలు, శివరాములు, తుపాకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాటయోధుడు

# మఖ్దూమ్ మొహియుద్దీన్

-- సాయుధ పోరాట వారోత్సవాలు

--జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** నిజాం నిరంకుశత్వానికి, దొరల దాష్టీకాలకు మరియు భూస్వాముల ఆగడాలను వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు కొనసాగిన 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం' ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ స్థానాన్ని సముపార్జించుకుని నిత్యనూతన చైతన్య స్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో 'దున్నేవాడిదే భూమి' అనే నినాదం మార్మోగిపోయింది. 'బాంచెన్ దొరా ... నీ కాళ్లు మొక్కుతా' అన్న పీడిత ప్రజానీకం ఆయుధాలు చేబూని దొరల, భూస్వాముల, పెత్తందారుల అరాచకాలను అంతమొందించారు. ఈ తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరుల త్యాగాలతో వేలాది గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందడమే కాకుండా పది లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు పంపిణీ చేయబడ్డాయి.

నిజాం నిరంకుశత్వానికి, భూస్వాముల దురాగతాలకు, రజాకార్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు మఖ్దూమ్ మొహియుద్దీన్. నిజానికి ఆయన ఉర్దూ కవి గానూ, ఉర్దూ అధ్యాపకుడు గానూ పేరు - ప్రఖ్యాతులు గడించారు. హైదరాబాదు సంస్థానంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఆయన ఒకరుగా ఉన్నారు.

మఖ్దూమ్ మొహియుద్దీన్ 1908 ఫిబ్రవరి 4 నాడు జన్మించారు. ఆయన 1937 లో ఎం.ఎ. డిగ్రీ పట్టా పొంది హైదరాబాద్ లోని సిటీ కాలేజీలో అధ్యాపక వృత్తిని చేపట్టి ఏడేళ్ల పాటు ఉర్దూ సాహిత్యాన్ని బోధించారు. మఖ్దూమ్ మొహియుద్దీన్ హైదరాబాద్‌లో ప్రోగ్రెసివ్ రైటర్స్ యూనియన్‌ను స్థాపించారు. 'శ్రామిక వర్గాల ఐక్యత ద్వారానే శ్రమదోపిడిని నిలువరించవచ్చు' అని నమ్మిన మఖ్దూమ్ మొహియుద్దీన్ 1930 లలో కామ్రేడ్స్ అసోసియేషన్‌లో చేరారు. ఆయన 1940 లో తన సహచరులతో కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ) లో చేరాడు. మఖ్దూమ్ మొహియుద్దీన్ ఉర్దూ భాషా కవిగా ఒదిగి ఎదిగారు. జనం కష్టనష్టాలు ఆయన కవితల్లో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఆయన కవితల్లో విప్లవ జ్వాలలు ఎగిసిపడుతాయి. ఒకపక్క పీడిత ప్రజల్లో చైతన్యం రగిలిస్తూనే మరోపక్క ప్రజా పోరాటాల్లో ముందుండి ఉద్యమాలను నడిపించారు మఖ్దూమ్ మొహియుద్దీన్. 'విప్లవ కవి' ('షాయర్-ఇ-ఇంక్విలాబ్") గా ఆయన పేరు గడించారు.నిజాం రాచరిక దుర్మార్గ వ్యవస్థను మఖ్దూమ్ మొహియుద్దీన్ అడుగడుగునా ప్రశ్నించాడు. హైదరాబాద్‌లో కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన 'వెలుగురేఖ'గా ప్రసరించాడు. మఖ్దూమ్ మొహియుద్దీన్ హైదరాబాద్‌లో బలమైన కార్మిక వర్గ ఉద్యమాన్ని నిర్మించారు. చంద్ర రాజేశ్వరరావు, రావి నారాయణరెడ్డి, రాజ బహదూర్ గౌర్ లాంటి నాయకులతో కలిసి ఆయన పనిచేశారు.



'నిజాం నిరంకుశ పాలనను అంతమొందించి ప్రజారాజ్య స్థాపన దిశగా ముందుకు సాగాలి' అని హైదరాబాద్ కమ్యూనిస్టు పార్టీ స్టేట్ కమిటీ తీర్మానించడంతో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పిలుపు ఇవ్వగానే ప్రకటనపై సంతకం చేసిన వారిలో మఖ్దూమ్ మొహియుద్దీన్ ఒకరుగా ఉన్నారు. ఆయన రాసిన 'హైదరాబాద్ 1946' అనే అనే కవిత తెలంగాణ సాయుధ పోరాటానికి సమరశంఖారావాన్ని రగిలించింది.తెలంగాణ సాయుధ పోరాటానికి మద్దతుగా హైదరాబాద్ నగరంలోని కార్మికులను ఏకం చేయడంలో మఖ్దూమ్ మొహియుద్దీన్ సఫలీకృతులయ్యారు. పోరాటం ఉధృతంగా కొనసాగుతూ ముందుకు దూసుకెళ్తున్న క్రమంలో దానిని సహించని నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఆయనను పట్టుకున్న వారికి భారీ బహుమతి ఇస్తామని ప్రకటించారు. ఆ సమయంలో మఖ్దూమ్ మొహియుద్దీన్ అజ్ఞాతంలోకి వెళ్ళి అక్కడి నుండే గెరిల్లా దళాలకు దిశా నిర్దేశం చేశారు.సాయుధ పోరాటం ముగిశాక మఖ్దూమ్ మొహియుద్దీన్ హైద్రాబాద్ రాష్ట్ర శాసనసభ్యుడు గానూ, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు గానూ పనిచేశారు. 1969 లో ఆయనకు ఉర్దూలో సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. మఖ్దూమ్ మొహియుద్దీన్ గౌరవార్థం హైదరాబాద్ లోని కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయానికి 'మఖ్దూమ్ భవన్' అని నామకరణం చేశారు. గత సంవత్సరమే ఆ భవనాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దారు.

'సమసమాజం సాక్ష్యాత్కరించబడి నూతన సమాజం ఆవిష్కరించబడాలి' అని మఖ్దూమ్ మొహియుద్దీన్ పరితపించారు. ఆయన అతి సాధారణమైన జీవితాన్ని గడిపారు. చివరి శ్వాస వరకు తాను నమ్మిన సిద్ధాంతాల కోసం మఖ్దూమ్ మొహియుద్దీన్ అవిశ్రాంతంగా ఉద్యమించారు. ఆయన 1969 ఆగస్టు 25 నాడు ఢిల్లీలో నిర్వహిస్తున్న కవి సమ్మేళనంలో గుండెపోటుతో మరణించారు. ఆయన మరణించినా ఆయన చేసిన పోరాటాలు నిప్పురవ్వలా ఎగిసిపడుతూ పీడిత ప్రజానీకంలో సజీవంగా వెలుగొందుతూనే ఉంటాయి.

# వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

-మొదటిపేజీ తరువాయి

కార్యదర్శి కె. చంద్రశేఖర్ అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ, చరిత్రను వక్రీకరించే మతోన్మాద శక్తుల తప్పుడు వాదనలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్యతో పాటు షేక్ బందగీ, మఖ్దూం మొహియుద్దీన్ వంటి అనేక మంది కమ్యూనిస్టు పోరాట యోధులు తమ ప్రాణాలను అర్పించి ప్రజా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని చంద్రశేఖర్ పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, వెట్టిచాకిరి నిర్మూలన కోసం తెలంగాణ రైతాంగం సాయుధ పోరాటం సాగించిందని స్పష్టం చేశారు. ఈ చారిత్రాత్మక పోరాటంలో ఎటువంటి పాత్ర పోషించని మతతత్వ శక్తులు నేడు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. హిందూ-ముస్లింల మధ్య జరిగిన ఘర్షణగా ఈ పోరాటాన్ని చిత్రీకరించడం పూర్తిగా చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు. నిజమైన చరిత్రను ప్రజలు తెలుసుకోవాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని సూచించారు.

### ఐదు వేల మంది కమ్యూనిస్టుల ప్రాణత్యాగం

"మా భూమిపై మాకు హక్కు ఉండాలి" అనే నినాదంతో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సుమారు ఐదు వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, పోరాట యోధులు తమ ప్రాణాలను అర్పించారని చంద్రశేఖర్ గుర్తు చేశారు. ప్రపంచ చరిత్రలోనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక గొప్ప ప్రజా ఉద్యమంగా నిలిచిందని తెలిపారు.

పోరాటానంతరం కమ్యూనిస్టుల నాయకత్వంలో లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడంతో పాటు అనేక ప్రాంతాల్లో గ్రామ రాజ్యాల ఏర్పాటుకు కృషి జరిగిందని పేర్కొన్నారు. భూస్వామ్య వ్యవస్థ, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా పేద ప్రజలను ఐక్యం చేసి సాగిన ఈ పోరాటం భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు.

### అమరవీరుల ఆశయాల సాధనకు పోరాటాలు

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల ఆశయాల సాధన కోసం రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సభలో తీర్మానించినట్లు చంద్రశేఖర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, పేదల హక్కుల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. నేటి యువత తెలంగాణ చరిత్రను క్షుణ్ణంగా అధ్యయనం చేసి వాస్తవాలను తెలుసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చరిత్రను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను యువత ప్రశ్నించాలని, కమ్యూనిస్టు పోరాట యోధుల త్యాగాలను భావితరాలకు చేరవేయాలని కోరారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కేవలం ఒక చారిత్రాత్మక ఘటన మాత్రమే కాదని, పేదలు, రైతులు, కూలీలు తమ హక్కుల కోసం సాగించిన మహోన్నత ప్రజా పోరాటమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొత్త నరసింహులు, నారాయణ, ప్రవీణ్, మాసయ్య, వార్డు సభ్యులు ఎల్లమ్మ, రమణ, శ్యామల, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో రాగా ఫర్ రైజ్ ఆఫ్ ఇండియా వాల్ పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్నా ఎమ్మెల్యే




**ఎల్లారెడ్డి,సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** రాగా ఫర్ రైజ్ ఆఫ్ ఇండియా పేరుతో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేపట్టిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వకేట్ కాటూరి వెంకటేశ్వర్లు పాదయాత్రకు మద్దతుగా హైదరాబాద్ లోని సీఎల్పీ కార్యాలయంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారితో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, దేశ అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా కాటూరి వెంకటేశ్వర్లుచేపట్టిన కన్యాకుమారి - కశ్మీర్ పాదయాత్ర అభినందనీయమని అన్నారు.ప్రజల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శ్రీ వెంకటేశ్వర్లకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామలక్ష్మణపల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ

ఏకగ్రీవంగా గ్రామ కమిటీ ఎన్నిక.. రిజర్వేషన్ల పరిరక్షణకు పోరాటం



**గాంధారి, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని రామలక్ష్మణపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా ఎర్రోళ్ల సతీష్, అధికార ప్రతినిధిగా బొల్లి సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సంగెం రాజు తెలిపారు.ఈ సందర్భంగా సంగెం రాజు మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ జాతి సంక్షేమం కోసం అందుబాటులో ఉంటామని అన్నారు. జాతి ప్రజల మంచి చెడుల్లో అండగా నిలుస్తామని, రిజర్వేషన్ల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సర్పంచ్ బంగారు శంకర్, గాంధారి పట్టణ అధ్యక్షుడు గడ్డమిది ప్రవీణ్, మండల కార్యదర్శి పోతారాజు రాజు, నేరల్ గ్రామ అధ్యక్షుడు సంజీవ్, అధికార ప్రతినిధి సంతోష్, సర్వాపూర్ అధ్యక్షుడు పర్వయ్య, రవీందర్, సిద్ధిరములు, కాశీరం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా దండుగుల లింగమయ్య



**ఎల్లారెడ్డి , సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి )** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించిన సమావేశంలో పలు బీసీ సంఘాల నేతలు పాల్గొని ఆర్. కృష్ణయ్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా దండుగుల లింగమయ్యను నియమిస్తూ నియామకం అందజేశారు.ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య ట్లాడుతూ... విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని లింగమయ్యకు సూచించారు.అనంతరం నూతనంగా నియమితులైన దండుగుల లింగమయ్య మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన పదవి బాధ్యతలను క్రమశిక్షణతో, అంకితభావంతో నిర్వహిస్తానని తెలిపారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేతకి, కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు చింతల శంకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రవణ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టి వినాయకుల పంపిణీ





-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను ప్రతిష్టించడం ఎంతో గొప్ప విషయమన్నారు. గర్గుల్ గ్రామంలో యువకులు, గ్రామ ప్రజలు గత అనేక సంవత్సరాలుగా ఏకతాటిపై నిలిచి మట్టి వినాయకులను ప్రతిష్టించడం అభినందనీయమన్నారు. గ్రామంలో గత 2017 సంవత్సరం నుంచి నిరంతరంగా మట్టి వినాయకుల ప్రతిష్టకు ప్రాధాన్యత ఇస్తుండటం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు గ్రామంలోని మండపాలలో మట్టి వినాయకులను ప్రతిష్టిస్తున్నారని, ఇకపై గ్రామంలోని ప్రతి ఇంటిలో కూడా మట్టి గణపతిని ప్రతిష్టించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గర్గుల్ గ్రామ ప్రజలు, యువకులు కలిసికట్టుగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వినాయక సంఘం అధ్యక్షుడిని సీఐ శ్రీధర్ గౌడ్ సన్మానించారు. అలాగే రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్ పోటీల్లో రజత పతకం సాధించిన అభిషేక్‌ను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన యువకుడు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చి పతకం సాధించడం గర్గుల్ గ్రామానికి గర్వకారణమని కొనియాడారు.

సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తాము అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం గ్రామంలో ఏదో ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. గ్రామ ప్రజలు, యువకులు ఇచ్చే సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని గర్గుల్ గ్రామాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

గర్గుల్ గ్రామం పేరు జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా వినిపించేలా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, యువకులు ఏకతాటిపై ఉంటే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమమైనా విజయవంతం చేయవచ్చని అన్నారు.

### డీజే సౌండ్లకు దూరంగా ఉండాలి

వినాయక చవితి వేడుకలను శాంతియుత, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సీఐ శ్రీధర్ గౌడ్, ఎస్సై రంజిత్ సూచించారు. గ్రామంలో ఎలాంటి డీజే సౌండ్లు ఏర్పాటు చేయవద్దని స్పష్టం చేశారు. అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

విద్యుత్ విషయంలో నిర్వాహకులు, యువకులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ వైర్లు, ఇతర ఏర్పాట్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎలాంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అల్లర్లకు తావివ్వకుండా వినాయక చవితి వేడుకల నుంచి గణపతి నిమజ్జనం పూర్తయ్యే వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

గర్గుల్ గ్రామంలోనే కాకుండా పరిసర ప్రాంతాలతో పాటు అన్ని గ్రామాల్లో కూడా పర్యావరణ హితమైన మట్టి వినాయకులను ప్రతిష్టించాలని సీఐ శ్రీధర్ గౌడ్, ఎస్సై రంజిత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమార్ గౌడ్, శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు, యాద గౌడ్, స్వామి, నరేష్ రెడ్డి, శ్రీనివాస్, భాను, శ్యామ్ రావు, నర్సారెడ్డి, రాజేష్, వివిధ వినాయక సంఘాల అధ్యక్షులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రోజీవాడిలో 80 ఏళ్ల వినాయక ఉత్సవాల వైభవం







**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం, ఇస్రోజీవాడి, గ్రామంలో కాలం మారుతోంది... తరాలు మారుతున్నాయి... జీవన విధానాలు మారుతున్నాయి... పాత సంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి. కానీ, కొన్ని గ్రామాల్లో మాత్రం పూర్వీకులు అందించిన వారసత్వాన్ని నేటి యువతరం ఎంతో బాధ్యతగా కాపాడుకుంటూ ముందుకు సాగుతోంది. అలాంటి అరుదైన సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామం. తాతలు, ముత్తాతలు ప్రారంభించిన వినాయక చవితి ఉత్సవాల సంప్రదాయాన్ని నాలుగు తరాలుగా కొనసాగిస్తూ గ్రామ ప్రజలు ఆదర్శంగా నిలుస్తున్నారు. కేవలం ఒక పండుగగా కాకుండా... గ్రామ ప్రజల ఐక్యతకు ప్రతీకగా, సామాజిక సేవకు వేదికగా, పూర్వీకుల జ్ఞాపకాలకు గుర్తుగా, భావితరాలకు స్ఫూర్తిగా ఈ వినాయక ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఈ చారిత్రక సంప్రదాయం 80వ వార్షికోత్సవానికి చేరుకోవడం ఇస్రోజీవాడి గ్రామ చరిత్రలో ఒక ప్రత్యేకమైన, చిరస్మరణీయమైన ఘట్టంగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామంలో వినాయక చవితి వేడుకలను గతంలో కంటే మరింత ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

**లోకమాన్య బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో సామూహిక వినాయక ఉత్సవాలు**

భారతదేశంలో సామూహిక వినాయక ఉత్సవాలకు ప్రత్యేకమైన చరిత్ర ఉంది. ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడం, ఐక్యతను పెంపొందించడం, జాతీయ భావాలను ప్రజల్లో నింపడం అనే లక్ష్యంతో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ వినాయక ఉత్సవాలకు విశేష ప్రాధాన్యత కల్పించారు.

ఆ స్ఫూర్తి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలకు విస్తరించింది. అదే స్ఫూర్తితో గ్రామీణ ప్రాంతాల్లోనూ వినాయక ఉత్సవాలు సామూహికంగా నిర్వహించడం ప్రారంభమైంది. ఇస్రోజీవాడి గ్రామంలోనూ నాటి పెద్దలు, పూర్వీకులు సామూహిక వినాయక పూజా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

ముత్తాతల కాలం నుంచి, తాతల కాలం వరకు వచ్చిన ఆ సంప్రదాయాన్ని ఒక తరం నుంచి మరో తరానికి అందిస్తూ నేటికీ కొనసాగించడం ఈ గ్రామ ప్రత్యేకతగా నిలిచింది.

మట్టి గణపతులే మా సంప్రదాయం..

పర్యావరణ పరిరక్షణ అనే పదం నేడు విస్తృతంగా వినిపిస్తున్నప్పటికీ, ఇస్రోజీవాడి గ్రామ పెద్దలు ఎన్నో దశాబ్దాల క్రితమే ప్రకృతికి ప్రాధాన్యతనిచ్చే సంప్రదాయాన్ని పాటించారు.

గ్రామంలో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతులను ప్రతిష్టించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ. పూర్వీకులు ప్రారంభించిన ఈ సంప్రదాయాన్ని నేటి యువతరం కూడా ఎంతో గౌరవంతో కొనసాగిస్తోంది.

ప్రకృతిలో కలిసిపోయే మట్టి గణపతులను ప్రతిష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. ఆధునిక కాలంలో వివిధ రకాల కృత్రిమ విగ్రహాలు అందుబాటులో ఉన్నప్పటికీ, పూర్వీకుల సంప్రదాయాన్ని వదలకుండా మట్టి గణపతులకే ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. "పూర్వీకులు చూపిన బాటే మాకు మార్గం" అనే భావనతో యువకులు ముందుకు సాగుతున్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో కొనసాగుతున్న ఉత్సవాలు

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కాలం నాటి పెద్దల జ్ఞాపకాలు, వారి ఆశయాలు, గ్రామ ఐక్యతను నేటి తరానికి అందించాలనే ఉద్దేశంతో ఈ వినాయక ఉత్సవాలను గ్రామంలో మరింత ప్రత్యేకంగా నిర్వహిస్తూ వచ్చారు.

1947 స్వాతంత్ర్య కాలం నాటి పెద్దల జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకుంటూ, వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇస్రోజీవాడి గ్రామంలో వినాయక ఉత్సవాల సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోంది.

ఈ సంప్రదాయం ఈ ఏడాది 80వ వార్షికోత్సవానికి చేరుకోవడం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. ఒక చిన్న గ్రామంలో ప్రారంభమైన సామూహిక వినాయక ఉత్సవం ఎనిమిది దశాబ్దాలుగా నిరంతరాయంగా కొనసాగడం నిజంగా అరుదైన విషయమని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

మొదటి తరం నుంచి నాల్గవ తరం వరకు...

ఒక సంప్రదాయాన్ని ప్రారంభించడం కంటే దానిని తరతరాలుగా కొనసాగించడం ఎంతో గొప్ప విషయం. పూర్వీకులు ప్రారంభించిన కార్యక్రమాలు వారి తర్వాతి తరాలు అదే స్ఫూర్తితో కొనసాగించినప్పుడే ఆ సంప్రదాయానికి నిజమైన విలువ ఏర్పడుతుంది.

ఇస్రోజీవాడి గ్రామంలో వినాయక ఉత్సవాల విషయంలో అదే జరుగుతోంది.

మొదటి తరం ప్రారంభించింది...

రెండో తరం కొనసాగించింది...

మూడో తరం మరింత బలోపేతం చేసింది...

నాల్గవ తరం నేడు బాధ్యతగా ముందుకు తీసుకెళ్తోంది...

తరాలు మారినా... సంప్రదాయం మారలేదు.

నాయకత్వం మారినా... లక్ష్యం మారలేదు.

కాలం మారినా... గ్రామ ఐక్యత మారలేదు.

ఇదే ఇస్రోజీవాడి వినాయక ఉత్సవాల ప్రత్యేకతగా నిలుస్తోంది.

చైతన్య యువజన సంఘం.. నాలుగు తరాల వారసత్వం

ప్రస్తుతం ఈ చారిత్రక వినాయక ఉత్సవాలను గ్రామంలోని చైతన్య యువజన సంఘం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.

ఈ సంఘంలో మొత్తం 29 మంది సభ్యులు ఉన్నారు. ఇందులో మరో విశేషం ఏమిటంటే... గతంలో ఈ ఉత్సవాలను ప్రారంభించిన పూర్వీకుల కుటుంబాలకు చెందిన వారసులే నేటికీ ఈ సంఘంలో కొనసాగుతున్నారు.

అంటే ఇది కేవలం ఒక యువజన సంఘం మాత్రమే కాదు...

పూర్వీకుల నుంచి వారసులకు అందిన ఒక బాధ్యత...

తరతరాలుగా కొనసాగుతున్న ఒక సంప్రదాయం...

గ్రామ ఐక్యతకు ప్రతీక...

సామాజిక సేవకు వేదిక...

అని చెప్పవచ్చు.

పూర్వీకులు వేసిన పునాదులపై నేటి యువతరం మరింత బాధ్యతతో ముందుకు సాగుతూ గ్రామానికి మంచి పేరు తీసుకువస్తోంది.

29 మంది యువకులు.. ఒకే లక్ష్యం

చైతన్య యువజన సంఘంలో 29 మంది సభ్యులు ఉన్నప్పటికీ, వారి ఆలోచన ఒకటే... లక్ష్యం ఒకటే... గ్రామ అభివృద్ధి అనే ధ్యేయం ఒకటే. వినాయక ఉత్సవాల సమయంలో మాత్రమే కాకుండా, సంవత్సరం పొడవునా గ్రామ ప్రజలకు అవసరమైన అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

గ్రామంలో ఏ సమస్య వచ్చినా తమ వంతు సహాయసహకారాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు.

పేదలకు సహాయం చేయడం...

అవసరమైన వారికి అండగా నిలవడం...

వైద్య సేవలను గ్రామానికి చేరువ చేయడం...

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం...

గ్రామ పరిశుభ్రతకు కార్యక్రమాలు చేపట్టడం...

రక్తదాన శిబిరాలు నిర్వహించడం...

వంటి అనేక కార్యక్రమాల ద్వారా యువత సామాజిక బాధ్యతను చాటుకుంటోంది.

కేవలం ఉత్సవాలు కాదు.. సామాజిక సేవే లక్ష్యం

చైతన్య యువజన సంఘం కేవలం వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించే సంఘంగా మాత్రమే పరిమితం కాలేదు.

సమాజానికి ఏదైనా చేయాలనే సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోంది.

గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు అందేలా కృషి చేస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా హరిత హారం కార్యక్రమాలను నిర్వహిస్తూ మొక్కలు నాటుతున్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కూడా గ్రామ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

గ్రామ పరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరిస్తున్నారు.

అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే లక్ష్యంతో రక్తదాన శిబిరాలను కూడా నిర్వహిస్తూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

వైద్య శిబిరాలతో గ్రామ ప్రజలకు సేవలు

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందరికీ సులభంగా అందుబాటులో ఉండవు. ఈ విషయాన్ని గుర్తించిన చైతన్య యువజన సంఘం గ్రామంలో వైద్య శిబిరాల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తోంది.

వివిధ వైద్య నిపుణుల సహకారంతో గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం, వ్యాధులపై అవగాహన కల్పించడం, అవసరమైన వారికి వైద్య సలహాలు అందించడం వంటి కార్యక్రమాలను చేపడుతోంది.

ప్రత్యేకంగా వర్షాకాలం, సీజనల్ వ్యాధులు ప్రబలే సమయంలో ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు యువజన సంఘం కృషి చేస్తోంది.

హరితహారంతో పచ్చని గ్రామం వైపు అడుగులు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో చైతన్య యువజన సంఘం హరితహారం కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతోంది.

గ్రామంలో మొక్కలు నాటడం, వాటి సంరక్షణపై అవగాహన కల్పించడం, యువతను పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు.

వినాయక ఉత్సవాల్లో మట్టి గణపతులకు ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, హరితహారం కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ పట్ల సంఘం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది.

మట్టి గణపతి... పచ్చని చెట్టు... పరిశుభ్రమైన గ్రామం... ఆరోగ్యవంతమైన ప్రజలు...

అనే లక్ష్యంతో యువకులు ముందుకు సాగుతున్నారు.

స్వచ్ఛ భారత్‌తో పరిశుభ్ర గ్రామం కోసం కృషి

పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని భావిస్తున్న చైతన్య యువజన సంఘం గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది.

గ్రామంలోని ప్రధాన వీధులు, సామాజిక ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా యువకులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రతి ఒక్కరూ తమ ఇంటిని మాత్రమే కాకుండా, తమ పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

సామూహిక కార్యక్రమాల ద్వారా గ్రామంలో పరిశుభ్రతపై చైతన్యం తీసుకురావడంలో సంఘం కీలక పాత్ర పోషిస్తోంది.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాన్ని కాపాడవచ్చనే ఉద్దేశంతో చైతన్య యువజన సంఘం రక్తదాన శిబిరాలను కూడా నిర్వహిస్తోంది.

యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలగిస్తూ, ఆరోగ్యవంతులైన యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని అవగాహన కల్పిస్తున్నారు.

వినాయక ఉత్సవాల ద్వారా భక్తిని పెంపొందించడమే కాకుండా, రక్తదానం వంటి కార్యక్రమాల ద్వారా మానవత్వాన్ని చాటుకోవడం ఈ సంఘం ప్రత్యేకతగా నిలుస్తోంది.

గ్రామ పెద్దల ఆశీస్సులు.. యువతకు అండ

చైతన్య యువజన సంఘం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు గ్రామ పెద్దలు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారు.

పూర్వీకులు ప్రారంభించిన ఈ సంప్రదాయాన్ని నేటి యువతరం కొనసాగించడం పట్ల గ్రామ పెద్దలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వినాయక ఉత్సవాల నిర్వహణలో అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ యువతను ప్రోత్సహిస్తున్నారు.

గ్రామంలోని ఇతర యువజన సంఘాలు కూడా చైతన్య యువజన సంఘానికి పూర్తి సహకారం అందిస్తున్నాయి.

ఈ విధంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి కార్యక్రమాలను విజయవంతం చేయడం ఇస్రోజీవాడి గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తోంది.

"మా పూర్వీకుల వారసత్వాన్ని కొనసాగిస్తున్నాం"

ఈ సందర్భంగా చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు లోకోటి ప్రశాంత్ మాట్లాడుతూ...

"మా ఇస్రోజీవాడి గ్రామంలో వినాయక ఉత్సవాలకు ఎంతో గొప్ప చరిత్ర ఉంది. మా ముత్తాతలు, తాతల కాలం నుంచి వస్తున్న ఈ సంప్రదాయాన్ని నేటి వరకు కాపాడుకుంటూ వస్తున్నాం. ఈ ఏడాది 80వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తున్నాం. మా చైతన్య యువజన సంఘంలో మొత్తం 29 మంది సభ్యులు ఉన్నారు. గతంలో ఈ ఉత్సవాలను ప్రారంభించిన మా పూర్వీకుల కుటుంబాలకు చెందిన సభ్యులే నేటికీ సంఘంలో కొనసాగడం మాకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది" అని తెలిపారు.

అంతేకాకుండా...

"కేవలం వినాయక ఉత్సవాలకే మా సంఘం పరిమితం కాలేదు. గ్రామ అభివృద్ధి కోసం వైద్య శిబిరాలు, హరితహారం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో మా వంతు సహాయం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. గ్రామ పెద్దలు, ఇతర యువజన సంఘాలు మాకు ఎంతో సహకరిస్తున్నారు. వారి ఆశీస్సులు, సహకారంతోనే మా కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి" అని పేర్కొన్నారు.

80వ వార్షికోత్సవం.. ప్రత్యేకమైన మైలురాయి

ఎనిమిది దశాబ్దాల చరిత్ర...

నాలుగు తరాల ప్రయాణం...

పూర్వీకుల ఆశయాలు...

నేటి యువతరం బాధ్యత...

29 మంది సభ్యుల ఐక్యత...

గ్రామ ప్రజల సహకారం...

ఈ అన్నింటి కలయికే ఇస్రోజీవాడి చైతన్య యువజన సంఘం.

ఈ ఏడాది 80వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

పూర్వీకుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ, వారి సేవలను గుర్తు చేసుకుంటూ, నేటి యువతరానికి సంప్రదాయాల గొప్పతనాన్ని తెలియజేసే విధంగా కార్యక్రమాలను నిర్వహించాలని సంఘం సభ్యులు భావిస్తున్నారు.

తరాలు మారినా చెక్కుచెదరని సంప్రదాయం

నేటి ఆధునిక యుగంలో యువత కొత్త జీవన విధానాల వైపు అడుగులు వేస్తున్నప్పటికీ, ఇస్రోజీవాడి యువకులు మాత్రం తమ మూలాలను మరచిపోలేదు.

తాతలు ఏం చేశారు...

ముత్తాతలు ఏ సంప్రదాయాన్ని పాటించారు...

గ్రామ పెద్దలు ఏ విలువలను కాపాడారు...

అనే విషయాలను గుర్తు చేసుకుంటూ, వాటిని భావితరాలకు అందించేందుకు కృషి చేస్తున్నారు.

పూర్వీకుల నుంచి అందిన సంప్రదాయాన్ని ఒక బాధ్యతగా భావిస్తూ నాలుగు తరాలుగా కాపాడుకోవడం నిజంగా అభినందనీయమని గ్రామ ప్రజలు చెబుతున్నారు.

గ్రామ ఐక్యతకు వినాయక ఉత్సవాలే వేదిక

వినాయక చవితి వేడుకలు ఇస్రోజీవాడి గ్రామంలో కేవలం మతపరమైన కార్యక్రమాలుగా మాత్రమే కాకుండా, గ్రామ ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే సందర్భంగా నిలుస్తున్నాయి.

పిల్లలు...

యువకులు...

మహిళలు...

గ్రామ పెద్దలు...

అన్ని వర్గాల ప్రజలు కలిసి వేడుకల్లో పాల్గొంటున్నారు.

ఈ సందర్భంగా పరస్పర సహకారం, సోదరభావం, గ్రామ ఐక్యత మరింత బలోపేతం అవుతోంది.

ఒకే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయడం వల్ల ఈ సంప్రదాయం ఎనిమిది దశాబ్దాలుగా నిరంతరాయంగా కొనసాగుతోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

భవిష్యత్ తరాలకు స్ఫూర్తి

నేటి యువత సంప్రదాయాలను కాపాడుకోవడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని ఇస్రోజీవాడి చైతన్య యువజన సంఘం తన కార్యక్రమాల ద్వారా సందేశం ఇస్తోంది.

పండుగలను జరుపుకోవడం మాత్రమే కాదు...

సమాజానికి ఏదైనా చేయాలి...

అవసరమైన వారికి సహాయం అందించాలి...

పర్యావరణాన్ని కాపాడాలి...

ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి...

రక్తదానం చేయాలి...

గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి...

అనే ఆలోచనతో యువకులు ముందుకు సాగుతున్నారు.

ఇదే నేటి యువతకు చైతన్య యువజన సంఘం అందిస్తున్న గొప్ప సందేశంగా నిలుస్తోంది.

పూర్వీకుల ఆశయాలకు నిజమైన వారసులు

ఎనభై సంవత్సరాల క్రితం గ్రామ పెద్దలు ప్రారంభించిన ఈ చిన్న ప్రయత్నం నేడు ఒక గొప్ప సంప్రదాయంగా మారింది.

నాడు కొంతమంది పెద్దలు ప్రారంభించిన కార్యక్రమం...

నేడు నాలుగు తరాల ప్రయాణంగా మారింది.

నాడు వినాయక పూజతో ప్రారంభమైన కార్యక్రమం...

నేడు సామాజిక సేవా కార్యక్రమాల వరకు విస్తరించింది.

నాడు పూర్వీకులు చూపిన మార్గం...

నేడు యువతకు మార్గదర్శకంగా మారింది.

ఇలా పూర్వీకుల ఆశయాలను కొనసాగిస్తూ వారి నిజమైన వారసులుగా ఇస్రోజీవాడి చైతన్య యువజన సంఘం సభ్యులు నిలుస్తున్నారు.

ఇస్రోజీవాడి.. సంప్రదాయం, సేవ, ఐక్యతకు చిరునామా

ఒకవైపు 80 సంవత్సరాలుగా కొనసాగుతున్న వినాయక ఉత్సవాల సంప్రదాయం...

మరోవైపు నాలుగు తరాలుగా కొనసాగుతున్న కుటుంబాల భాగస్వామ్యం...

29 మంది యువకుల సంఘటిత శక్తి...

గ్రామ పెద్దల ఆశీస్సులు...

ఇతర యువజన సంఘాల సహకారం...

గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతు...

సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ...

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత...

ఇవన్నీ కలిసినప్పుడు ఇస్రోజీవాడి గ్రామం ప్రత్యేకంగా నిలుస్తోంది.

"80 ఏళ్ల చరిత్ర.. నాలుగు తరాల వారసత్వం.. 29 మంది యువకుల ఐక్యత.."

"వినాయక భక్తితో పాటు సామాజిక సేవా స్ఫూర్తి.."

"పూర్వీకుల సంప్రదాయానికి ప్రతిరూపంగా చైతన్య యువజన సంఘం.."

ఇస్రోజీవాడి గ్రామానికి గర్వకారణంగా నిలుస్తున్న చైతన్య యువజన సంఘం

పూర్వీకులు ప్రారంభించిన సంప్రదాయాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ... గ్రామ ఐక్యతను పెంపొందిస్తూ... పర్యావరణాన్ని పరిరక్షిస్తూ... సామాజిక సేవలో ముందుండి... భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తూ...

ఇస్రోజీవాడి చైతన్య యువజన సంఘం తన 80వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటోంది.

తరాలు మారినా... సంప్రదాయం మారదు...

కాలం మారినా... సంస్కృతి చెదరదు...

యువతరం మారినా... పూర్వీకుల ఆశయాలు మరువరు...

అనే మాటలకు ఇస్రోజీవాడి గ్రామంలోని చైతన్య యువజన సంఘం నాలుగు తరాల చరిత్ర సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది.

ఇస్రోజీవాడి చైతన్య యువజన సంఘం...

80 ఏళ్ల చరిత్రకు ప్రతీక..!

నాలుగు తరాల సంప్రదాయానికి సజీవ సాక్ష్యం..!



# ఆలయ చోరీ కేసును ఛేదించిన తాడ్వాయి పోలీసులు

**నిందితుడి అరెస్ట్.. రూ.75 వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** తాడ్వాయి మండలంలోని పీరమాయికుంట తండా గ్రామ శివారులో జరిగిన ఆలయ చోరీ కేసును తాడ్వాయి పోలీసులు ఛేదించారు. ఆలయాల్లో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి సుమారు రూ.75 వేల విలువైన బంగారు, వెండి ఆభరణాలతో పాటు చోరీకి ఉపయోగించిన ఇనుప రాడ్డును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీరమాయికుంట తండా గ్రామ శివారులోని దుర్గామాత, సేవాలాల్ ఆలయాల తాళాలను గుర్తుతెలియని వ్యక్తులు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన సెప్టెంబర్ 9వ తేదీ రాత్రి చోటుచేసుకుంది. ఆలయాల్లోని అర తులం బంగారు ముక్కుపుడక, ఒక తులం వెండి ముక్కుపుడక, అర తులం బంగారు పుస్తెల జత, 30 తులాల వెండి గొలుసును దుండగులు అపహరించారు. చోరీకి గురైన ఆభరణాల విలువ సుమారు రూ.75 వేలుగా అంచనా వేశారు. ఈ ఘటనపై ఫిర్యాదుదారుడు సునావత్ నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎల్లారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో సదాశివనగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వీరయ్య, తాడ్వాయి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.



**సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో ఛేదింపు**

చోరీ ఘటనకు సంబంధించి పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించారు. అదే సమయంలో గ్రామస్తుల సహకారంతో స్థానికంగా సమాచారం సేకరించి నిందితుడి కదలికలపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. విశ్వసనీయ సమాచారం అందడంతో పీరమాయికుంట/పల్లెగడ్డ తండాకు చెందిన జాదవ్ ప్రేమదాస్ (26)ను అదుపులోకి తీసుకుని విచారించారు. పోలీసుల విచారణలో అతను ఆలయ చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిపారు.

**చోరీ సొత్తు, ఇనుప రాడ్డు స్వాధీనం**

నిందితుడి సమాచారం మేరకు అతను దాచిన చోరీ సొత్తును పోలీసులు పంచనామా నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే నేరానికి ఉపయోగించిన సుమారు 20 అంగుళాల పొడవైన ఇనుప రాడ్డును కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో అర తులం బంగారు ముక్కుపుడక, ఒక తులం వెండి ముక్కుపుడక, అర తులం బంగారు పుస్తెల జత, 30 తులాల వెండి గొలుసు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.75 వేలుగా పేర్కొన్నారు.

**పోలీసు సిబ్బందికి ఎస్పీ అభినందనలు**

ఆలయ చోరీ కేసును సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారాన్ని సమన్వయం చేసుకుంటూ తక్కువ సమయంలో ఛేదించిన సదాశివనగర్ సీఐ వీరయ్య, తాడ్వాయి ఎస్సై నరేష్‌తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. నిందితుడిని చట్టపరమైన విధానాలను పాటిస్తూ అరెస్ట్ చేసి తదుపరి న్యాయపరమైన చర్యల నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# అంత్యక్రియలు, దినకర్మ రోజుల్లో నీటి ఇబ్బందులు

**స్మశాన వాటికకు మున్సిపల్ నుంచి వాటర్ ట్యాంకర్ పంపాలి**

**అధికారుల నిర్లక్ష్యంపై మాజీ కౌన్సిలర్ల ఆగ్రహం**

**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఇంద్రనగర్ కాలనీ స్మశాన వాటికలో అంత్యక్రియలు, దినకర్మ కార్యక్రమాల సమయంలో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన రోజు అంత్యక్రియలకు, అనంతరం దినకర్మ కార్యక్రమానికి మున్సిపల్ అధికారులు వాటర్ ట్యాంకర్ పంపకపోవడంతో ప్రైవేట్‌గా నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని తెలిపారు.

అంత్యక్రియలు నిర్వహించే కుటుంబాలకు ఇప్పటికే తీవ్ర విషాదంలో ఉండే పరిస్థితి ఉంటుందని, అలాంటి సమయంలో నీటి కోసం కూడా ఇబ్బందులు పడాల్సి రావడం బాధాకరమని మాజీ వార్డు కౌన్సిలర్లు సంఘీ మోహన్, సంఘీ వేణుగోపాల్, సంఘీ రాజలింగం అన్నారు. ఒక్కో ప్రైవేట్ వాటర్ ట్యాంకర్‌కు సుమారు రూ.వెయ్యి చొప్పున ఖర్చు అవుతోందని, అంత్యక్రియల రోజు, దినకర్మ రోజు కలిపి సుమారు రూ.2 వేల వరకు అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు.

ఈ సమస్యపై మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి సమాచారం అందించినప్పటికీ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. స్థానిక వార్డు కౌన్సిలర్‌కు ఫోన్ చేసినా స్మశాన వాటికకు వాటర్ ట్యాంకర్ పంపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలోని స్మశాన వాటికల్లో కనీస సౌకర్యాలు కల్పించడం అధికారుల బాధ్యత అని అన్నారు.

**మహిళలకు మరింత ఇబ్బంది**



ముఖ్యంగా దినకర్మ కార్యక్రమాలకు మృతుల బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు మహిళలు కూడా పెద్ద సంఖ్యలో హాజరవుతారని, ఆ సమయంలో నీటి సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. స్మశాన వాటికలో నీరు అత్యవసర అవసరమని, దీనిని సాధారణ సమస్యగా కాకుండా మానవతా దృక్పథంతో చూడాలని కోరారు.

ఇకపై ఇంద్రనగర్ కాలనీ స్మశాన వాటికలో ఎవరైనా మృతి చెందినప్పుడు అంత్యక్రియల రోజున ఒక వాటర్ ట్యాంకర్, దినకర్మ రోజున మరో వాటర్ ట్యాంకర్‌ను మున్సిపల్ ఆధ్వర్యంలో ఉచితంగా పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు అవసరమైన సమయంలో మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉండాలని, స్మశాన వాటికకు నీటి సరఫరా కోసం ప్రత్యేకంగా ఒక విధానం ఏర్పాటు చేయాలని కోరారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సంఘీ మోహన్, సంఘీ వేణుగోపాల్, సంఘీ రాజలింగం డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘీ కుటుంబ సభ్యులు, బంధువులు, మహిళలు పాల్గొని స్మశాన వాటికలో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు.

# గణపతి నిమజ్జనం వరకు శాంతియుత వాతావరణం కొనసాగించాలి

**అల్లర్లకు తావివ్వకుండా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలి**

**విద్యుత్ వైర్ల విషయంలో చిన్నపిల్లలు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలి**

**తిమ్మక్‌పల్లిలో దేవునిపల్లి పోలీసుల గణపతి శాంతి కమిటీ సమావేశం**

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో దేవునిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం గణపతి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన, భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించడంతో పాటు గణపతి నిమజ్జనం పూర్తయ్యే వరకు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు ఐకమత్యంతో వ్యవహరించి పండుగను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద ఎటువంటి వివాదాలు, గొడవలు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా వినాయక మండపాల ఏర్పాటు సమయంలో విద్యుత్ వైర్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలకు దగ్గరగా మండపాలు ఏర్పాటు చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపిల్లలు విద్యుత్ వైర్ల వద్దకు వెళ్లకుండా పెద్దలు పర్యవేక్షించాలని తెలిపారు. వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గణపతి ఉత్సవాలు భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీకలని, వాటిని శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి గ్రామస్తుడి బాధ్యత అని అన్నారు. నిమజ్జన కార్యక్రమం వరకు గ్రామంలో ఎలాంటి అల్లర్లకు, వివాదాలకు తావివ్వకుండా పరస్పర సహకారంతో వ్యవహరించాలని కోరారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మక్‌పల్లి గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామంలోని వివిధ వినాయక మండపాల అధ్యక్షులు, ప్రెసిడెంట్లు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. గణపతి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా పాల్గొన్న వారు తెలిపారు.

# నేడు వినాయక చతుర్థి... మండపాలకు తరులుతున్న గణనాథులు..!





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -13(ప్రజా జ్యోతి ):** నేడు వినాయక చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా అంతటా భక్తి శ్రద్ధలు వెల్లివిరుస్తున్నాయి. వాడవాడలా ఏర్పాటు చేసిన మండపాలకు గణనాథులు తరలి వెళ్తున్నారు. ఆదివారం ఉదయం నుంచే విగ్రహ తయారీ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. భక్తులు, యువకులు ట్రాక్టర్లు, డీసీఎం వ్యాన్లలో గణపతి విగ్రహాలను అత్యంత జాగ్రత్తగా మండపాలకు తరలిస్తున్న దృశ్యాలు కనిపించాయి. కొందరు విగ్రహాలకు దుమ్ము, ధూళి సోకకుండా ప్లాస్టిక్ కవర్లు కప్పి, మరికొందరు ప్రభావళాలను వేరుగా పట్టుకుని తీసుకెళ్తున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ కలిసి గణపతి బప్పా మోరియా నినాదాలతో విగ్రహాలను వాహనాలపైకి ఎక్కిస్తున్నారు. రంగురంగులలో వివిధ భంగిమల్లో సిద్ధమైన వినాయక విగ్రహాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. నేడు ఉదయం నుంచే మండపాలలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గణపతి విగ్రహ ప్రతిష్ఠాపనలు జరగనున్నాయి. దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. పోలీసులు సైతం శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టారు.

# బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకు సామగ్రి పంపిణీ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -13(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో గల వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థినులకు ఆదివారం 1వ వార్డు కౌన్సిలర్ తమ్మల గాయత్రి శ్యాంసుందర్, డీసీసీ ఉపాధ్యక్షులు మంచిర్యాల విద్యాసాగర్, 12వ వార్డు కౌన్సిలర్ దశరథ్ పాల్గొని ప్రభుత్వం అందించిన చెద్దర్లు, బెడ్ షీట్లు, రగ్గులు, స్కూల్ బ్యాగులు, షూస్ తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థినీయులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవర్చుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్, ఆయాలు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.


# గణపతి నిమజ్జనం వరకు శాంతియుత వాతావరణం కొనసాగించాలి

**అల్లర్లకు తావివ్వకుండా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలి**

**విద్యుత్ వైర్ల విషయంలో చిన్నపిల్లలు, పెద్దలు అప్రమత్తంగా ఉండాలి**

**తిమ్మక్‌పల్లిలో దేవునిపల్లి పోలీసుల గణపతి శాంతి కమిటీ సమావేశం**





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలంలోని తిమ్మక్‌పల్లి గ్రామంలో దేవునిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం గణపతి శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతమైన, భక్తిపూర్వక వాతావరణంలో నిర్వహించడంతో పాటు గణపతి నిమజ్జనం పూర్తయ్యే వరకు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, వినాయక మండపాల నిర్వాహకులు ఐకమత్యంతో వ్యవహరించి పండుగను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. వినాయక మండపాల వద్ద ఎటువంటి వివాదాలు, గొడవలు తలెత్తకుండా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.

ముఖ్యంగా వినాయక మండపాల ఏర్పాటు సమయంలో విద్యుత్ వైర్ల విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలకు దగ్గరగా మండపాలు ఏర్పాటు చేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపిల్లలు విద్యుత్ వైర్ల వద్దకు వెళ్లకుండా పెద్దలు పర్యవేక్షించాలని తెలిపారు. వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

గణపతి ఉత్సవాలు భక్తి, ఆనందం, ఐక్యతకు ప్రతీకలని, వాటిని శాంతియుత వాతావరణంలో నిర్వహించడం ప్రతి గ్రామస్తుడి బాధ్యత అని అన్నారు. నిమజ్జన కార్యక్రమం వరకు గ్రామంలో ఎలాంటి అల్లర్లకు, వివాదాలకు తావివ్వకుండా పరస్పర సహకారంతో వ్యవహరించాలని కోరారు. ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తిమ్మక్‌పల్లి గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉపసర్పంచ్ గొర్రె పరమేశ్వర్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామంలోని వివిధ వినాయక మండపాల అధ్యక్షులు, ప్రెసిడెంట్లు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. గణపతి ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ కలిసి పనిచేస్తామని ఈ సందర్భంగా పాల్గొన్న వారు తెలిపారు.


# సోయాబీన్‌లో ఈగల్-111పై క్షేత్ర ప్రదర్శన





**సదాశివనగర్, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని తిమ్మజివాడి గ్రామంలో సోయాబీన్ పంటపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈగల్ సీడ్స్111 అండ్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు శాల గురుడు ధర్మారెడ్డి పొలంలో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 180 నుంచి 200 మంది రైతులు పాల్గొని పంట ఎదుగుదలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ రీజినల్ సేల్స్ మేనేజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. గత 44 ఏళ్లుగా ఈగల్ సీడ్స్ సంస్థ సోయాబీన్, మొక్కజొన్న, వరి, గోధుమలు, కూరగాయల విత్తనాలను రైతులకు అందిస్తూ విశ్వసనీయతను పొందిందన్నారు. ప్రదర్శనలో ఉన్న ఈగల్-111 సోయాబీన్ రకం మంచి కాయ పొడవు, అధిక గింజల శాతంతో పాటు రసం పీల్చే పురుగులను తట్టుకునే సామర్థ్యం కలిగి ఉందని తెలిపారు. తెగుళ్లను తట్టుకుని మంచి దిగుబడినిచ్చే లక్షణాలు ఈ రకం ప్రత్యేకతలని వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాయిలు, స్థానిక విత్తన డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమాన్ని సేల్స్ ఆఫీసర్ సాయికిరణ్ సమన్వయం చేశారు. క్షేత్ర ప్రదర్శన ద్వారా రైతులు సోయాబీన్ సాగులో మెరుగైన పద్ధతులు, అధిక దిగుబడికి అనుకూలమైన విత్తన రకాలపై అవగాహన పొందారు.

# కొండా సురేఖకు 'పెద్ద బాధ్యత' ఏంటది?

**వరంగల్:** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఢిల్లీ పర్యటనకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. శనివారం సాయంత్రమే వారు హనుమకొండలోని రాంనగర్ నివాసానికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే కార్యకర్తలకు ఫోన్ చేసి సమావేశానికి హాజరు కావాలని కొండా మురళి సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఈసమావేశంలో నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా రానున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో.. కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకోవడంతోపాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



**కీలక బాధ్యత అప్పగిస్తారా?**

సమావేశం అనంతరం కొండా సురేఖ ఢిల్లీకి వెళ్లనున్నట్లు సమాచారం. అక్కడ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను కలిసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈపర్యటనకు సంబంధించి అధికారిక సమాచారం ఇంకా వెలువడాల్సి ఉంది. ఢిల్లీలో పార్టీ సంస్థాగత వ్యవహారాలు, తెలంగాణ రాజకీయ పరిస్థితులు, వరంగల్ ప్రాంతంలో పార్టీ బలోపేతం వంటి అంశాలపై చర్చ జరిగే అవకాశముందని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, సురేఖకు కీలక బాధ్యత అప్పగించే అంశంపై పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో పార్టీకి సంబంధించిన ఏదైనా ముఖ్యమైన బాధ్యతను అప్పగించనున్నారా? లేక పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ప్రత్యేక పాత్ర కల్పించనున్నారా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. దీనిపై స్పష్టత రావాలంటే ఢిల్లీ పర్యటన పూర్తయ్యే వరకు వేచి చూడాల్సిందేనని నాయకులు అంటున్నారు.

**రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ**

ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ కొండా దంపతులతో మాట్లాడారు. ఈనేపథ్యంలో ఈ అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఆ భేటీలో రాష్ట్ర రాజకీయాలు, పార్టీ పరిస్థితులు, కొండా దంపతుల రాజకీయ పాత్రపై చర్చ జరిగినట్లు సమాచారం. అప్పటి నుంచే సురేఖకు పార్టీపరంగా కొత్త బాధ్యత దక్కవచ్చనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. మరోవైపు, కొండా దంపతులకు వరంగల్ జిల్లాలో ఉన్న రాజకీయ ప్రభావాన్ని పార్టీ అధిష్టానం పరిగణనలోకి తీసుకుంటోందని వారి అనుచరులు భావిస్తున్నారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు, కేడర్‌ను సమన్వయం చేసేందుకు సురేఖ సేవలను వినియోగించుకోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయితే, ఇవన్నీ ప్రస్తుతానికి పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చలేనని, అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే అసలు విషయం స్పష్టమవుతుందని నాయకులు చెబుతున్నారు. దీంతో ఆదివారం రాంనగర్‌లో జరగనున్న కార్యకర్తల సమావేశం, అనంతరం కొండా సురేఖ ఢిల్లీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. సమావేశంలో కొండా దంపతులు చేసే వ్యాఖ్యలు, ఢిల్లీ పర్యటనపై వెల్లడించే వివరాలు, పార్టీ అధిష్టానంతో జరిగే చర్చలపై కాంగ్రెస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

# వడివడిగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు పనులు

**డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియ వేగవంతం**

**వారం రోజుల్లో ముగ్గురు నోడల్ అధికారుల నియామకం**

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఆధ్వర్యంలో సమీక్ష**

**న్యూఢిల్లీ:** రక్షణ, వాణిజ్యపరంగా అత్యంత వ్యూహాత్మకమైన ఆదిలాబాద్ విమానాశ్రయ ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రాజెక్టు పురోగతిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో శనివారం ఢిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ భేటీలో పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రాజెక్టు అమలును పకడ్బందీగా, వేగవంతంగా పూర్తి చేసేందుకు రక్షణ శాఖ, పౌరవిమానయాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక్కో నోడల్ అధికారిని వచ్చే వారంలోగా నియమించాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే ప్రాజెక్టు డీపీఆర్, మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించారు. ఉత్తర తెలంగాణలో పౌర విమానయాన మౌలిక వసతుల కల్పనతోపాటు ప్రాంతీయ వైమానిక అనుసంధాన మెరుగుదలకు ఈ ప్రాజెక్టు బాటలు వేస్తుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.



**రక్షణ శాఖ సంపూర్ణ సహకారం..**

దేశ రక్షణపరంగా వ్యూహాత్మక ప్రాంతమైన ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ అభివృద్ధికి రక్షణ శాఖ సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా కీలక ముందడుగు పడిందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 17న రక్షణ, పౌర విమానయాన శాఖల అధికారులు ఆదిలాబాద్ విమానాశ్రయ స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ కోసం 2.75 కిలోమీటర్ల పొడవైన రన్‌వే నిర్మాణం అవసరమని తేల్చారు. ప్రస్తుతం ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధీనంలో 369.45 ఎకరాల భూమి అందుబాటులో ఉండటంతో ప్రాజెక్టు పూర్తిస్థాయి అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని అధికారులు నిర్ణయించారు.

# పెసరకు దక్కని మద్దతు ధర

**రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1.60 లక్షల ఎకరాల్లో పెసర సాగు**

**ప్రభుత్వ కేంద్రాలు ఏర్పాటు కాక వ్యాపారుల ఇష్టారాజ్యం**

**నాఫెడ్‌కు లేఖ రాసి చేతులు దులుపుకున్న మార్క్‌ఫెడ్**

ఖమ్మం: ఎల్‌నినో ప్రభావంతో సరైన వర్షాలు లేకున్నా, అడపాదడపా కురిసిన వర్షాలతో సాగు చేసిన పెసర పంటకు మద్దతు ధర దక్కడం లేదు. ప్రభుత్వ పరంగా కొనుగోళ్లు లేక కేంద్ర ప్రభుత్వం క్వింటాకు నిర్ణయించిన రూ.8,780 ధర దక్కక, వ్యవసాయ మార్కెట్లలో వ్యాపారుల తీరుతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో పెసర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థ నాఫెడ్‌కు మార్క్‌ఫెడ్ లేఖ రాసి చేతులు దులుపుకుంది.



**గణనీయంగా పెరిగిన సాగు**

రాష్ట్రంలో పెసర సాధారణ సాగు విస్తీర్ణం 64,610 ఎకరాలుగా అంచనా వేశారు. గత ఏడాది 61,348 ఎకరాల్లోనే సాగైంది. కానీ ఈసారి అంచనాలకు మించి 1,60,182 ఎకరాల్లో సాగు చేశారు. వర్షాభావంతో మెట్టతోపాటు తరి పంటలు లేని చోట రైతులు పెసర సాగు చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. గత ఏడాదితో పోలిస్తే 98,834 ఎకరాల్లో అదనంగా పంట సాగవగా.. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో విస్తీర్ణం ఎక్కువగా ఉంది. పంట చేతికి వచ్చి నూర్పిడి చేస్తున్న రైతులు వ్యవసాయ మార్కెట్లకు తీసుకొస్తున్నారు. అయితే, ఎకరానికి 5 క్వింటాళ్ల దిగుబడి వస్తుందనుకున్నా రెండు క్వింటాళ్లు దాటలేదు. ఈ పంటకు కూడా మద్దతు ధర లేక రైతుల ఆశలు అడియాశలవుతున్నాయి.

**మద్దతు ధర హుష్**

కేంద్ర ప్రభుత్వం పెసర క్వింటాకు రూ.8,780 మద్దతు ధర ప్రకటించింది. ఈ ధర మార్కెట్లలో ఎక్కడా దక్కడం లేదు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లోనే పరిశీలిస్తే గత నెల 14న కొనుగోళ్లు ప్రారంభం కాగా క్వింటాకు గరిష్టంగా రూ.7,600, రూ.3,400 కనిష్ట ధరగా నమోదైంది. అంటే గరిష్ట -- కనిష్ట ధరకు మధ్య వ్యత్యాసం క్వింటాకు ఏకంగా రూ.4,200 తేడా ఉంది. ఈనెల 1న గరిష్టంగా రూ.7,600 పలకగా.. కనిష్ట ధర రూ.3,400కే పరిమితమైంది. కేంద్ర ప్రభుత్వ మద్దతు ధర ఒక్క క్వింటాకూ దక్కలేదు.

# అభివృద్ధి పేరుతో గోదావరిఖనిలో వివాదాస్పదంగా చెట్ల నరికివేత

**రామగుండం మున్సిపల్ అధికారులపై స్థానికుల నిలదీత**

**కోల్ :** 'వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే.. అవి మనల్ని రక్షిస్తాయని' అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యావరణ సందర్భంలో ప్రజలకు హితబోధ చేస్తుంటారు.. ఇవన్నీ ఉచిత సలహాలేనా..? ఆ సూచనలు ప్రజలకు తప్ప తమకు కాదన్నట్టుంది రామగుండం నగర పాలక అధికారుల ధోరణి. పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాలుగా ప్రజలకు నీడనిస్తూ, ప్రాణవాయువు అందించే వృక్షాల నరికివేత చర్యల పట్ల పర్యావరణ ప్రేమికులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటికి మొన్న గోదావరిఖని ప్రధాన చౌరస్తా పోచమ్మ ఆలయం వద్ద 70 యేళ్ల నాటి భారీ వృక్షంను నేలమట్టం చేశారు. అలాగే బస్టాండ్ సమీపంలోని చెట్లను అభివృద్ధి పనుల పేరుతో నరికివేశారు. ఈ చర్యలపై స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు ఆందోళనలు చేపట్టారు. ఈ సంఘటన మరువకముందే తాజాగా రెండు రోజుల క్రితం గోదావరిఖని రాజేష్ థియేటర్ వద్ద గల యేళ్ల నాటి భారీ వృక్షాలను సరికివేయడం వివాదాస్పదంగా మారింది.



అధికారుల తీరుపై సామాజిక మాధ్యమం వేదికగా విమర్శలు గుప్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అధికారులే ఇలా చెట్లను నరకడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . సామాన్యులు చెట్లను నరికితే కేసులు, జరిమానాలు విధించే నగర పాలక అధికారులకు ఇవి కనిపించడం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి హుంకరిస్తే అధికారులు కళ్లకు గంతలు కట్టుకోవాల్సిందేనా అని విమర్శిస్తున్నారు. ఇప్పటికే చుట్టూ పరిశ్రమల ప్రభావంతో కాలుష్యపు కబంధపు హస్తంలో చిక్కుకున్న రామగుండంలో పర్యావరణంను పెంపొందించాల్సింది పోయి భారీ వృక్షాలను నరుక్కుంటూ పోతే గాలి నాణ్యత, ఉష్ణోగ్రతలు, నీడ, పచ్చదనంపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉందనీ, వేసవిలో ప్రకృతి ప్రయోజనాలు కోల్పోతామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో ఒకవైపు కూల్చివేతలు జరుగుతుండగా.. మరోవైపు ప్రకృతి విధ్వంసం కు పాల్పడడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్ల నరికివేతకు పాల్పడిన బాధ్యులపై పర్యావరణ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే శాసనసభ నడవాలంటే తెరవెనుక పెద్ద సైన్యమే పనిచేస్తుంది. 250 మంది అసెంబ్లీ సచివాలయ సిబ్బంది, మార్షల్స్, 300 మంది పోలీసులు, శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడానికి వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మంది సెక్షన్ ఆఫీసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అసెంబ్లీకి వస్తారు. వారందరికీ ఓవర్ టైం అలవెన్స్, భోజనం, రవాణా ఖర్చు ప్రభుత్వానిదే. దీనికితోడు అసెంబ్లీ హాల్‌లో ఏసీలు, లైటింగ్, లైవ్ టెలికాస్ట్, వాటి నిర్వహణ సిబ్బంది, క్యాంటీన్, కాగితాల ముద్రణ ఖర్చులు అదనం. ఇవి కాకుండా సభ జరిగే రోజున ప్రతి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి రోజువారీ భత్యం రూ. 2,000, ప్రయాణ భత్యం, హైదరాబాద్‌లో ఉచిత బంగ్లా, కారు, ఇద్దరు పీఏల జీతాలను ప్రభుత్వమే భరిస్తుంది. సభకు హాజరు కాకపోయినా జీతం వస్తుంది కానీ డైలీ అలవెన్స్ మాత్రం సభకు వస్తేనే లభిస్తుంది. ఇలా అన్నీ కలిపితే కేవలం ఒక రోజుపాటు (ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల దాకా లెక్కన) రాష్ట్ర శాసనసభ నిర్వహణకు దాదాపు రూ. కోటి నుంచి రూ.కోటిన్నర దాకా ఖర్చవుతుంది. గతంలో ఒక బ్రీఫింగ్ మీటింగ్‌కే రూ. 13.59 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. గతేడాది రాష్ట్ర అసెంబ్లీ 149 గంటలపాటు జరిగిందని పీఆర్ఎస్ నివేదిక చెబుతోంది.

# ఆ యాప్‌రం ఎక్కువే!

**వివాహేతర సంబంధాల యాప్**

**వినియోగంలో టాప్--5లో హైదరాబాద్**

**డేటా దుర్వినియోగం, సైబర్ నేరగాళ్ల**

**ముప్పు పొంచి ఉందంటున్న పోలీసులు**

**సమస్యలకు ఇలాంటి యాప్‌లు పరిష్కారం కాదంటున్న మానసిక వైద్య నిపుణులు**



**హైదరాబాద్:** వివాహేతర సంబంధాల యాప్‌ల వినియోగంలో దేశంలోని టాప్--5 నగరాల్లో హైదరాబాుద్ ఉన్నట్లు తేలింది. డిస్క్రీషన్ డేటింగ్(రహస్య డేటింగ్) పేరిట వివాహేతర సంబంధాలు ఏర్పరుచుకోవడానికి కెనడాకు చెందిన ఓ యాప్ అడ్డాగా మారింది. తాజాగా ఆ విదేశీ యాప్ సంస్థ ప్రకటించిన తాజా గణాంకాల ప్రకారం దేశంలో 5 లక్షల మందికిపైగా యాక్టివ్ యూజుర్లు ఉండగా.. ఇందులో హైదరాబాద్‌కు చెందిన 1.10 లక్షల మంది సభ్యత్వం కలిగి ఉన్నారు. యూజర్ల సంఖ్య ఆధారంగా దేశంలోనే టాప్--5 నగరాల్లో భాగ్యనగరం ఉందని కంపెనీ పేర్కొంది. ఐటీ కారిడార్లు గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ ప్రాంతాల నుంచే 60 శాతం ట్రాఫిక్ తమ యాప్‌నకు వస్తోందని వెల్లడించింది. మొత్తం యూజర్లలో 68 శాతం మంది 25 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వారు ఉంటున్నారట. కొన్ని నివేదికల ప్రకారం..ఈ యాప్ కొత్త సబ్‌స్క్రైబర్లలో భారత్ ప్రపంచంలోనే 3వ స్థానంలో ఉంది.

**యాప్ ఫీచర్లలో గోప్యత**

ఇండియా యూజర్ ట్రెండ్స్ అండ్ డేటా ప్రైవసీ నివేదిక ప్రకారం.. ఈ యాప్ అందించే రహస్య ఫీచర్లు వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. ఫొటోలను బ్లర్ చేసుకొనే అవకాశం ఉండటం, క్రెడిట్ కార్డులతో చెల్లింపుల విధానం, బ్యాంక్ స్టేట్‌మెంట్లలో యాప్‌పేరు కనిపించకుండా బిల్లింగ్ చేయడం వంటి సెక్యూరిటీ ఫీచర్లు ఉండటం వల్ల ఇది ఇలాంటి కార్యకులాపాలకు పాల్పడేవారికి ఆకర్షణీయంగా మారుతోంది.

**పోలీసులు, సైబర్‌నిపుణుల హెచ్చరికలు**

డేటింగ్ యాప్‌ల కోసం వెంపర్లాడే వారియిని సైబుర్‌నేరగాళ్లు బెదిరించి దోచుకొనే ప్రమాదం ఉందని సైబర్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. సైబర్ క్రై మ్ గణాంకాల ప్రకారం డేటింగ్ యాప్‌లుకు సంబంధించిన ఫిర్యాదులు మూడేళ్లలో 40% పెరిగాయి. మరోవైపు డిజిటల్ గోప్యతకు 100% గ్యారంటీ ఉండదని, బ్లాక్‌మెయిల్, ఆర్థిక మోసాల ప్రమాదం ఉందని సైబర్ నిపుణులు హెచ్చరిుస్తున్నారు. వివాహేతర సంబంధాల వల్ల సామాజికంగా, మానసికంగా ఎదురుయ్యే పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని మానసిక వైద్య నిపుణులు సూచిుస్తున్నారు. వైవాహిక బంధాలు బలహీనుపడ్డాయని డేటింగ్‌యాప్‌లను ఆశ్రయించడం సమస్యకు శాశ్వత పరిష్కారం కాదని చెబుతున్నారు.

## టి.జీవన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు



**జగిత్యాల :** బీఆర్ఎస్ ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి, సంక్షేమానికి ఎంతో కృషి చేసిందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి అన్నారు. మాజీ ఎన్ఎస్‌యూఐ లీడర్ జగిత్యాల పట్టణ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మహేష్ తన మిత్రులతో కలిసి జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కుల వృత్తులను నీరుగార్చిందన్నారు. గతంలో కేసీఆర్ చేపట్టిన ప్రజాహిత కార్యక్రమాలను ప్రజానీకానికి చేరవేయడం మన బాధ్యతగా ముందుకు పోవాలని సూచించారు. బీఆర్ఎస్‌లోనే కార్యకర్తలకు నిజమైన గుర్తింపు లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బిజినెస్

### 'ఏఐ'ని తగ్గిద్దాం.. టెక్ దిగ్గజాల సంచలన నిర్ణయం



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పరస్పరం పోటీ పడే దిగ్గజ సంస్థల అధినేతలు ఒక కీలక అంశంపై అనూహ్యంగా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అత్యాధునిక ఏఐ మోడళ్ల సామర్థ్యాలను పెంచే వేగాన్ని కొంతకాలం తగ్గించి, భద్రతా చర్యలకు మరింత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై, ఓపెన్ఏఐ సీఈవో సామ్ ఆల్ట్మాన్, ఎక్స్ఏఐ అధినేత ఎలోన్ మస్క్ అభిప్రాయపడ్డారు. మితిమీరిన ఏఐ పురోగతిపై ఆందోళనలను వ్యక్తం చేస్తూ ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై తాజాగా సుదీర్ఘ పదాల వ్యాసాన్ని ప్రచురించారు. ఇందులో ఏఐ అభివృద్ధిని పూర్తిగా నిలిపివేయాలని కాకుండా, అత్యాధునిక మోడళ్ల సామర్థ్యాలు పెరుగుతున్న వేగాన్ని కొంత తగ్గించాలని ఆయన సూచించారు. అలా చేస్తే ఏఐ భద్రత, నియంత్రణ, ప్రమాదాల అంచనా వంటి అంశాలు సాంకేతిక పురోగతికి అనుగుణంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. "ఏఐ మోడళ్ల సామర్థ్యాలను మెరుగుపరిచే వేగాన్ని మనం తగ్గించాలి. పురోగతి అయినా వేగంగానే ఉంటుంది. అయితే మనకు లభించే అదనపు సమయాన్ని తెలివిగా ఉపయోగించుకోవాలి" అనేది అమోడై ప్రధాన వాదన. ఏఐని పూర్తిగా ఆపడం వల్ల దాని ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉందని, అదే సమయంలో ఎలాంటి నియంత్రణలు లేకుండా వేగంగా ముందుకు వెళ్లడం కూడా ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. ఏఐ వ్యవస్థలు తమకంటే మెరుగైన తదుపరి తరం వ్యవస్థల అభివృద్ధికి మరింతగా సహకరించే స్థాయికి చేరుకుంటున్నాయని అమోడై ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల అభివృద్ధి ఇదే వేగంతో కొనసాగితే, వచ్చే 6 నుంచి 12 నెలల్లో తప్పుదోవ పట్టిన ఏఐ ఏజెంట్ల సమూహం ఇంటర్నెట్‌ను తమ చేతుల్లోకి తీసుకోవచ్చని ఆయన హెచ్చరించారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే వందల బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం సంభవించే అవకాశం ఉందని అంచనా వేశారు.


ఈ ఆందోళనలకు ఇటీవల జరిగిన ఒక ఘటన మరింత బలం చేకూర్చింది. జూలైలో ఓపెన్ఏఐ సంస్థ నిర్వహించిన అంతర్గత సైబర్‌సెక్యూరిటీ పరీక్షల సమయంలో కొన్ని ఏఐ మోడళ్లు తమను ఇంటర్నెట్ నుంచి వేరు చేయడానికి ఏర్పాటు చేసిన నియంత్రణలను దాటాయి. అనంతరం ఓపెన్ఏఐ అంతర్గత పరిశోధనా మౌలిక వసతులతో పాటు 'హగ్గింగ్ ఫేజ్' వ్యవస్థల్లోకి చొరబడ్డాయి.

**స్వతంత్ర నిపుణులకు యాక్సెస్**

ఈ నేపథ్యంలో ఏఐ సంస్థల్లో భద్రతా పరీక్షలను మరింత స్వతంత్రంగా నిర్వహించాలనేది అమోడై ప్రతిపాదనల్లో ఒకటి. ఆంత్రోపిక్ తమ వ్యవస్థలకు ఉద్యోగుల తరహా యాక్సెస్ కల్పిస్తూ థర్డ్‌పార్టీ నిపుణులను అనుమతిస్తామని ప్రకటించింది. వీరు సంస్థ భద్రతా ప్రమాణాలను వాస్తవంగా పాటిస్తుందా లేదా అన్నది స్వతంత్రంగా పరిశీలించనున్నారు. ఈ ప్రతిపాదనకు సామ్ ఆల్ట్మాన్ వెంటనే మద్దతు తెలిపారు. ఓపెన్ఏఐ కూడా అదే విధానాన్ని అనుసరిస్తుందని వెల్లడించారు. ఈ అంశంపై మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఇక ఎలాన్ మస్క్ కూడా దీనికి మద్దతు పలుకుతూ అమోడై చేసిన పోస్టును ఉటంకిస్తూ "డారియో చెప్పింది నిజమే" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## స్టాక్ మార్కెట్ క్లోజింగ్ ఆక్షన్ సెషన్..

# సెబీ కొత్త ప్రతిపాదనలు



స్టాక్ మార్కెట్‌లో ఇటీవల ప్రవేశపెట్టిన క్లోజింగ్ ఆక్షన్ సెషన్ కారణంగా ఎక్స్‌పైరీ రోజున డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ ధరల నిర్ణయంపై తలెత్తిన ఆందోళనలకు పరిష్కారం చూపేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఇండెక్స్, సింగిల్ స్టాక్ డెరివేటివ్స్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ సెటిల్‌మెంట్ ధరను ఎలా నిర్ణయించాలన్న అంశంపై రెండు ప్రత్యామ్నాయాలను సూచించింది. ఈ ప్రతిపాదనలపై మార్కెట్ భాగస్వాములు అక్టోబర్ 3 వరకు తమ అభిప్రాయాలను సమర్పించవచ్చు.

**సీఏఎస్‌తో వచ్చిన మార్పులపై సమీక్ష**

ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో సీఏఎస్‌ను సెబీ గత ఆగస్టు 3 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. షేర్లకు మరింత పారదర్శకంగా క్లోజింగ్ ప్రైస్ నిర్ణయించడమే దీని ప్రధాన ఉద్దేశం. అయితే ఎక్స్‌పైరీ రోజుల్లో సీఏఎస్ సమయంలో ఇండెక్స్ ఆప్షన్స్‌లో భారీగా ట్రేడింగ్ జరగడం, ఇండెక్స్ స్థాయిల్లో హెచ్చుతగ్గులు కనిపించడంతో డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ ధరపై మార్కెట్ భాగస్వాములు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో ప్రస్తుత విధానాన్ని సమీక్షించనున్నట్లు సెబీ ఇటీవల ప్రకటించింది.

**రెండు సెటిల్‌మెంట్ విధానాలు**

బ్లెండెడ్ వీవ్యాప్: ఈ విధానంలో సాధారణ నిరంతర ట్రేడింగ్ సెషన్ చివరి 30 నిమిషాల్లో జరిగిన లావాదేవీలతో పాటు, 10 నిమిషాల సీఏఎస్‌లో జరిగిన ట్రేడ్లను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. రెండు సెషన్లలో జరిగిన వాస్తవ ట్రేడింగ్ వాల్యూమ్ ఆధారంగా వాటికి వెయిటేజీ ఇచ్చి సెటిల్‌మెంట్ ధరను నిర్ణయిస్తారు. సీటీఎస్ వీవ్యాప్: ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని కొనసాగించడం మరో ప్రత్యామ్నాయం. అంటే సాధారణ ట్రేడింగ్ సెషన్‌లో చివరి 30 నిమిషాల్లో జరిగిన లావాదేవీల వాల్యూమ్ వెయిటెడ్ యావరేజ్ ప్రైస్ ఆధారంగానే డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ సెటిల్‌మెంట్ ధరను నిర్ణయిస్తారు.

**ఏడాది పాటు ప్రస్తుత విధానమే?**

సీఏఎస్ కొత్త వ్యవస్థ కావడంతో మార్కెట్ పాల్గొనేవారికి దానిపై మరింత అవగాహన రావడానికి సమయం ఇవ్వాలని సెబీ భావిస్తోంది. అందువల్ల వెంటనే బ్లెండెడ్ వీవ్యాప్‌కు మారకుండా, కనీసం ఏడాది పాటు సీటీఎస్ వీవ్యాప్‌ను కొనసాగించి, ఆ తర్వాత సీఏఎస్‌లో లిక్విడిటీ, భాగస్వామ్యం, వివిధ మార్కెట్ పరిస్థితుల్లో వేలం పనితీరును సమీక్షించి బ్లెండెడ్ వీవ్యాప్‌కు మారే అవకాశాన్ని పరిశీలించాలని ప్రతిపాదించింది.

**ఇండెక్స్ వ్యాల్యూ ప్రదర్శనకు బ్రేక్?**

సీఏఎస్ సమయంలో కనిపించే ఇండికేటివ్ ఇండెక్స్ వాల్యూపై కూడా సెబీ కీలక ప్రతిపాదన చేసింది. వేలంలో ఉన్న ఆర్డర్ల ఆధారంగా రూపొందే ఇండికేటివ్ ఈక్విలిబ్రియం ప్రైస్ వాస్తవంగా జరిగిన ట్రేడ్ ధర కాదని, అందువల్ల దాని ఆధారంగా రూపొందే ఇండెక్స్ విలువను కూడా వాస్తవ మార్కెట్ స్థాయిగా భావించే అవకాశం ఉందని సెబీ పేర్కొంది. ఈ నేపథ్యంలో సీఏఎస్ సమయంలో ఐఈపీ ఆధారంగా రూపొందే ఇండికేటివ్ ఇండెక్స్ వాల్యూను ప్రదర్శించకుండా ఉండే అవకాశం ఉంది. అయితే వ్యక్తిగత షేర్లకు సంబంధించిన ఐఈపీలను మాత్రం కొనసాగించాలని ప్రతిపాదించింది.

**మార్కెట్ టైమింగ్స్‌లోనూ మార్పుల ప్రతిపాదన**

సెటిల్‌మెంట్ విధానంతో పాటు సీటీఎస్, సీఏఎస్, డెరివేటివ్స్ ట్రేడింగ్ మధ్య సమయ సమన్వయాన్ని కూడా సెబీ పునఃపరిశీలిస్తోంది. ఇందులో రెండు టైమింగ్ ఆప్షన్లను ప్రతిపాదించింది. ఒకదానిలో సీఏఎస్‌కు ముందు సీటీఎస్‌ను 3:30 గంటల వరకు, ఎఫ్‌డవో ట్రేడింగ్‌ను 3:45 గంటల వరకు కొనసాగించే విధానం ఉంది. మరోదానిలో సీటీఎస్‌ను 3:15 గంటలకు, ఎఫ్‌డవోను 3:30 గంటలకు ముగించే అవకాశం ఉంది. అదేవిధంగా సీఏఎస్ ముగిసిన తర్వాత డెరివేటివ్స్ ట్రేడింగ్ వ్యవధిని ఐదు నిమిషాలకు పరిమితం చేయడం, సెషన్ల మధ్య మార్పు సమయాన్ని ఒక నిమిషానికి తగ్గించడం వంటి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. సీఏఎస్‌లో రిఫరెన్స్ ధరకు ±1 శాతానికి మించి ఉన్న లిమిట్ ఆర్డర్లను రద్దు చేయడంపై పరిమితులు, ధరను మెరుగుపరిచే దిశలో మాత్రమే మార్పులకు అనుమతి ఇవ్వడం వంటి చర్యలను కూడా సెబీ పరిశీలిస్తోంది.

## ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రోడ్డు.. జిందాల్ స్టీల్ గిన్నిస్ రికార్డ్

ఇంటర్నెట్ డెస్క్: జిందాల్ స్టీల్ లిమిటెడ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్ వద్ద ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రహదారిని నిర్మించి ఈ రికార్డును దక్కించుకొంది. ఈ మేరకు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. స్టీల్ తయారీ ప్రక్రియలో వెలువడే చెత్తను స్టీల్ స్లాగ్‌గా పిలుస్తారు. సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తో జిందాల్ స్టీల్ కంపెనీ జట్టుకట్టి.. దాదాపు 2 లక్షల టన్నుల ప్రాసెస్ చేసిన స్టీల్ స్లాగ్‌తో 1.85 కిలోమీటర్ల పొడవైన రోడ్డును నిర్మించింది. సాధారణ రోడ్లతో పోలిస్తే.. స్టీల్ స్లాగ్ రహదారులు ఎక్కువ కాలం మన్నుతాయని శాస్త్రీయంగా తేలింది. 30–40 శాతం వరకు ఖర్చు తగ్గుతుంది. నిర్వహణ వ్యయాలు కూడా తక్కువే. శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల కలయికతో దేశ నిర్మాణానికి




అవసరమైన విలువైన వనరులను తయారు చేయొచ్చని ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జిందాల్ స్టీల్ లిమిటెడ్ ఛైర్మన్ నవీన్ జిందాల్ తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వ్యర్థాల నుంచి సంపద సృష్టించొచ్చని అన్నారు. స్టీల్ స్లాగ్‌ను రోడ్డు నిర్మాణంలో విలువైన వనరుగా అభివర్ణించారు.

## జూనియర్ హాకీ ఆసియా కప్..

# భారత్‌కు డబుల్ ధమాకా

**మోఖి (చైనా):** ఆసియా కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత మహిళల జట్టు, పురుషుల జట్టు స్వర్ణాలు సాధించాయి. చైనాతో జరిగిన ఫైనల్‌లో భారత మహిళా జట్టు 1–0 తేడాతో గెలుపొందింది. మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్‌ను భారత క్రీడాకారిణి సానిక చంద్రకాంత్ మనే 17వ నిమిషంలో సాధించింది. భారత మహిళల జట్టు ఈ కప్‌ను గెలుచుకోవడం ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం. 2023 ఎడిషన్‌లో దక్షిణ కొరియాను ఓడించి తొలి టైటిల్ సాధించిన భారత్.. 2024 ఎడిషన్‌లో చైనాను మట్టికరిపించి రెండోసారి విజేతగా నిలిచింది. తాజాగా ఆసియా కప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత జట్టు జూనియర్ ప్రపంచ కప్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. హ్యాట్రిక్ కొట్టిన భారత అమ్మాయిల బృందానికి హాకీ ఇండియా నగదు ప్రోత్సాహం ప్రకటించింది. జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.

అబ్బాయిలు కూడా

ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత్ 4–1 తేడాతో కొరియాను ఓడించింది. భారత్ తరఫున అజిత్ యాదవ్ (9వ నిమిషం),



అన్మోల్ (13వ), ప్రభ్‌దీప్‌సింగ్ (21వ), అషు మౌర్య (50వ) గోల్స్ చేశారు. కొరియా ఓటమి ఖాయమైన తర్వాత 54వ నిమిషంలో ఆ జట్టు ప్లేయర్ లీ మిన్–హ్యోక్ గోల్ చేశాడు. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా నాలుగో టైటిల్ కావడం విశేషం. గత మూడు ఎడిషన్లలో (2015, 2023, 2024) పాకిస్థాన్ ప్రత్యర్థి కాగా.. మూడుసార్లు చిరకాల ప్రత్యర్థిని భారత్ చిత్తుగా ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. అబ్బాయిల బృందానికి కూడా హాకీ ఇండియా జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

## టీమిండియాలోకి ఎవరూ ఊహించని ప్లేయర్లు?

ఈ నెలఖారులో వెస్టిండీస్‌తో ప్రారంభం కానున్న వన్డే, టీ20 సిరీస్‌కు భారత జట్లను బీసీసీఐ సెలక్షన్ కమిటీ సోమవారం ప్రకటించే అవకాశముంది. అయితే మహారాష్ట్ర బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుండడంతో అతడి స్థానంలో గైక్వాడ్‌ను ఎంపిక చేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్–వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానుండగా.. అదే సమయంలో భారత మరో జట్టు ఆసియా క్రీడల్లో బిజీగా ఉండనుంది. ఒకే సమయంలో రెండు వేర్వేరు టోర్నీలు జరుగుతుండటంతో జట్ల ఎంపిక సెలక్టర్లకు పెద్ద సవాలుగా మారింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి కీలక ప్లేయర్లు ఏషియన్ గేమ్స్ కారణంగా విండీస్‌తో వన్డేలకు అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ బుమ్రా ఆసియా క్రీడల్లో పాల్గొనకపోతే కచ్చితంగా విండీస్ సిరీస్‌లో ఆడుతాడు. రుతురాజ్ చివరగా డిసెంబర్ 2025లో దక్షిణాఫ్రికాపై భారత తరఫున ఆడాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ సాధించినప్పటికి, జట్టులో పోటీ కారణంగా అతడు చోటు కోల్పోయాడు.



సీనియర్ జట్టులో లేకపోయినా భారత 'ఎ' జట్టులో మాత్రం రెగ్యులర్ సభ్యునిగా రుతురాజ్ ఉన్నాడు. ఆస్ట్రేలియా 'ఎ'తో జరగనున్న అనాధికరిక వన్డే సిరీస్‌లో ఇండియా–ఎ కెప్టెన్‌గా గైక్వాడ్ వ్యవహరించనున్నాడు. ఇక గైక్వాడ్‌తో పాటు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కూడా తిరిగి వన్డే జట్టులోకి రానున్నట్లు సమాచారం. కేఎల్ రాహుల్‌కు బ్యాకప్‌గా అతడిని తీసుకోవాలని సెలక్టర్లు యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఆసియాకప్, విండీస్ వన్డే షెడ్యూల్

సెప్టెంబర్ 27: విండీస్‌తో తొలి వన్డే

సెప్టెంబర్ 28: ఆసియా క్రీడల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్

సెప్టెంబర్ 30: గౌహతిలో విండీస్‌తో రెండో వన్డే

అక్టోబర్ 1: ఆసియా క్రీడల సెమీ–ఫైనల్

అక్టోబర్ 3: విండీస్‌తో మూడో వన్డే.. అదే రోజు ఆసియా క్రీడల స్వర్ణ, కాంస్య పతకాల మ్యాచ్‌లు

## స్పోర్ట్స్

### జూనియర్లు జయహో.. పసిడితో గర్జించిన అబ్బాయిలు, అమ్మాయిలు..!




ఏహెచ్ఎఫ్ జూనియర్ ఆసియా కప్‌లో భారత్ పంజా విసిరింది. టాప్ గేర్‌లో ఆడిన టీమిండియా ఏకంగా రెండు విభాగాల్లోనూ పసిడితో మెరిసింది. ఆదివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాపై అబ్బాయిల జట్టు జయభేరి మోగించగా.. ఉత్కంఠ పోరులో చైనాకు చెక్ పెట్టారు అమ్మాయిలు. దాంతో.. స్వల్ప వ్యవధిలోనే పోడియం మీద మువ్వన్నెల జెండా రెండుసార్లు రెపరెపలాడింది. అంతేకాదు ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తును సొంతం చేసుకుంది. హాకీలో సీనియర్ జట్లు విఫలమైనా.. జూనియర్ టీమ్ మాత్రం పసిడి పతకం కొల్లగొట్టింది. ఆసియా కప్‌లో పురుషుల, మహిళల జట్లు అద్భుత విజయంతో స్వర్ణం సాధించాయి. ఆదివారం టైటిల్ పోరులో అబ్బాయిల బృందం చేతిలో దక్షిణ కొరియా కంగుతినగా.. అమ్మాయిల ధాటికి చైనా తోకముడిచింది. కొరియాతో ఫైనల్లో 4–1తో విజయం సాధించింది పురుషుల జట్టు. ఆట మొదలైన 9వ నిమిషంలోనే అజీత్ యాదవ్ గోల్ చేయగా.. అన్మోల్ ఎక్కా 13వ నిమిషంలో, ప్రభ్‌దీప్ సింగ్ గోల్‌తో తొలి అర్థ భాగంలోనే భారత్ పైచేయి సాధించింది. రెండో అర్థ భాగంలో కొరియా ఖాతా తెరిచినా అశూ మౌర్యలు చెరొక గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందింది. తద్వారా ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తు పట్టేసింది.

దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో

టైటిల్ పోరులో అమ్మాయిల జట్టు సైతం గొప్పగా ఆడి చైనాను నిలువరించింది. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని అడ్డుకున్న టీమిండియా 1–0తో గోల్డ్ మెడల్ కొల్లగొట్టింది. ఈ విజయంతో ఐదో ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ పోటీలకు అర్హత సాధించింది టీమిండియా. సంచలన ప్రదర్శనతో ఆసియా కప్ గెలుపొందిన మహిళల జట్టుకు హాకీ ఇండియా రివార్డులు ప్రకటించింది. స్క్వాడ్‌లోని ప్లేయర్లకు రూ.3 లక్షలు, కోచింగ్ సిబ్బందికి తలా రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.



# యూత్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ప్రణమ్ దేవరాజ్ 'శ్రీరస్తు'.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు షురూ!

నటుడు ప్రణమ్ దేవరాజ్ కథానాయకుడిగా, టాలెంటెడ్ బ్యూటీ సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటిస్తోన్న తాజా చిత్రం 'శ్రీరస్తు'. హరి క్రియేషన్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా శంకర్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పెండ్లిమడుగు హరి కృష్ణ గౌడ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో ఏకకాలంలో ద్విభాషా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కుటుంబ విలువలకు పెద్దపీట వేస్తూనే, సరికొత్త యూత్ ఫుల్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. ముఖ్యంగా హీరో హీరోయిన్ల మధ్య సాగే క్యూట్ లవ్ స్టోరీ, వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకే ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను ఈ సినిమా కచ్చితంగా ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో మరో ప్రత్యేక ఆకర్షణగా కన్నడ స్టార్ హీరో ప్రజ్వల్ దేవరాజ్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. వీరితో పాటు సుమన్, దేవి ప్రసాద్, ఆమని, చైత్ర రాయ్, ప్రసాద్ బెహ్రా, రవి ప్రకాష్, రవి శివ తేజ వంటి అనుభవజ్ఞులైన ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర అద్భుతమైన బాణీలు సమకూరుస్తున్నారు. బాల సరస్వతి సినిమాటోగ్రఫీ, శ్రీ వర్కల ఎడిటింగ్, కృష్ణ మాయ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలు సినిమా స్థాయిని మరింత పెంచుతున్నాయి. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ అల్లరితో కూడిన కుటుంబ కథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# ధ్రువ్ విక్రమ్ కొత్త సినిమా 'జాకీ'.. అదరగొట్టే ఫస్ట్ లుక్‌తో ఎంట్రీ!

ప్రముఖ నటుడు చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా కొనసాగుతున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'జాకీ' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్ర బృందం అధికారికంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ధ్రువ్ విక్రమ్ సరికొత్త హెయిర్‌స్టైల్‌తో, స్టైలిష్ బ్రౌన్ దుస్తుల్లో ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాడు. దూకుడైన హావభావాలతో, ముందుకు చాచిన పిడికిలితో ఉన్న అతని లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌ను గమనిస్తే, వాస్తవికతకు దగ్గరగా ఉండే గ్రిట్టీ యాక్షన్‌కు కామిక్ బుక్ తరహా స్టైల్‌ను జోడించినట్టు తెలుస్తోంది. పోస్టర్‌పై "నో రీటేక్స్ అలౌడ్" అనే ట్యాగ్‌లైన్ ఇవ్వడం సినిమా కాన్సెప్ట్‌పై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్, తమిళ చిత్ర పరిశ్రమలో నిర్మిస్తున్న నాలుగో ప్రాజెక్ట్ ఇది. ఈ చిత్రానికి కరణ్ అరవింద్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, విలక్షణ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఫస్ట్ లుక్‌ను బట్టి చూస్తే, 'జాకీ' ఒక స్టైలిష్, మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను అలరించనుందని స్పష్టమవుతోంది. ఈ ప్రకటనతో ధ్రువ్ విక్రమ్ అభిమానులు, సినీ ప్రియులలో ఉత్సాహం నెలకొంది.







# ఏడుగురు మహిళల విభిన్న ప్రయాణం.. ఆకట్టుకుంటున్న 'హ్యాపీ జర్నీ' ట్రైలర్!

భిన్నమైన మనస్తత్వాలు కలిగిన కొంతమంది మహిళలు ఒకే ట్రిప్‌కు వెళ్తే ఎలాంటి సరదా సంఘటనలు, ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయనే విభిన్న కథాంశంతో వస్తున్న తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలయ్యి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ సీనియర్ నటి అన్నపూర్ణ, ఆమని, ప్రముఖ యాంకర్ ఝాన్సీలతో పాటు వంశీ, పాయల్ రాధాకృష్ణ, సునయన, రవి శివతేజ, జినీష అలిశెట్టి, రూప శ్రీనివాస్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివిధ తరాలకు చెందిన ఏడుగురు మహిళలు యూరప్ ట్రిప్ నేపథ్యంలో సాగే ప్రయాణమే ఈ సినిమా ప్రధాన కథాంశం. మొదట్లో భిన్నమైన అభిప్రాయాల కారణంగా వారి మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు, సరదా సంభాషణలు, ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ప్రయాణాన్ని ఎలా సాగించారనే భావోద్వేగపూరిత అంశాలతో ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు. అభీరామ్ నాయుడు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గుట్ట ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిలిం కార్పొరేషన్ పతాకాలపై గుట్ట బాలాజీ, గుండాల కౌశిక్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర బాణీలు అందిస్తుండగా, మణికంఠ సుబ్రమణియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. మంచి వినోదం, సెంటిమెంట్ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ 'హ్యాపీ జర్నీ' చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఇరుముడి' సక్సెస్: రవితేజను స్వయంగా అభినందించిన చిరంజీవి, రామ్ చరణ్



మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా కలిసి అభినందించారు. రవితేజ, దర్శకుడు శివ నిర్వాణతో పాటు ఇతర యూనిట్ సభ్యులతో వారు సమావేశమై సినిమా విజయం పట్ల తమ సంతోషాన్ని పంచుకున్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి, రామ్ చరణ్ స్వయంగా చిత్ర యూనిట్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వాస్తవానికి, సినిమా విడుదలైనప్పుడే చిరంజీవి సోషల్ మీడియా వేదికగా 'ఇరుముడి' బృందాన్ని ప్రశంసించిన విషయం తెలిసిందే. ఇప్పుడు నేరుగా కలవడం ఇండస్ట్రీలో సానుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఇటీవల చిరంజీవి సోషల్ మీడియాలో స్పందిస్తూ, "ప్రియమైన తమ్ముడు రవితేజ 'త్రినాథ్' పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయి సినిమాను తన భుజాలపై మోశాడు" అని కొనియాడారు. దర్శకుడు శివ నిర్వాణ కథను ఎంతో భావోద్వేగభరితంగా, లోతుగా తెరకెక్కించారని ప్రశంసించారు. చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన చిన్నారి నక్షత్రకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.

# తెలుగువారిని కట్టిపడేసేలా 'పిఠాపురంలో.. అలా మొదలైంది'.. సెప్టెంబర్ 18న గ్రాండ్ రిలీజ్!

కుటుంబ బంధాలు, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే అనురాగం, నేటి తరానికి సరిపోయే సరికొత్త కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'పిఠాపురంలో... అలా మొదలైంది'. ప్రముఖ దర్శకుడు మహేష్ చంద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి హైదరాబాద్‌లో చిత్ర యూనిట్ అత్యంత వైభవంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ప్రముఖ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు.కొత్త సినిమాలు చూడండి ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులు మాట్లాడుతూ సినిమా విజయంపై తమ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. నటకిరీటి డా. రాజేంద్రప్రసాద్ తన సుదీర్ఘ సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఈ సినిమాపై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రపంచంలోని తెలుగువారందరూ కనెక్ట్ అయ్యే అద్భుతమైన కంటెంట్ ఈ చిత్రంలో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో జరిగే కథే ఇదని, క్లైమాక్స్ సన్నివేశాలు చూసి ఆర్టిస్టులు కూడా కన్నీళ్లు పెట్టుకున్నారంటే ఇందులో ఎంతటి బలమైన ఎమోషన్ ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ సమేతంగా థియేటర్లకు వెళ్లి ఈ చిత్రాన్ని ఆదరించాలని ఆయన ప్రేక్షకులను కోరారు. దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ, తాను ఈ సినిమాకు మనసుతో పాటు ప్రాణం పెట్టి పని చేశానని, ఇప్పటివరకు తాను చేసిన చిత్రాలన్నింటికంటే ఇది ఒక భిన్నమైన స్థాయిలో ఉంటుందని చెప్పారు. నిర్మాతలలో ఒకరైన ఆకుల సురేష్ మాట్లాడుతూ, తన ఊరిలో చూసిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ కథను రాసుకున్నానని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం కచ్చితంగా అలరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, చదలవాడ శ్రీనివాసరావు, ప్రసన్న కుమార్, బివిఎస్ రవి, వీర శంకర్, సముద్ర, రాం ప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన తదితరులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుండగా, చిన్న సినిమాలను ఆదరించే ప్రేక్షకులకు ఇది చక్కటి అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967